IRS PUBLICATIONS
irspublications12@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

మంగళవారం, 20 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 71 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

### క్యాబ్‌లో ప్రయాణించి సమస్యలు తెలుసుకున్న రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్19(సూర్యవాస్తవం): క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది. రైడ్ బుక్ అయితేనే పని. లేదంటే లేదు.. తొలుత ఉబెర్, ఓలా ఇతర కంపెనీలు డ్రైవర్లకు మంచి కమిషన్ ఇచ్చేవి. తర్వాత కమిషన్లు తగ్గించాయి. రైడ్స్ ఆశించిన స్థాయిలో రావడం లేదు. మెట్రో పాలిటన్ సిటీలో కుటుంబాన్ని పోషించేంత ఆదాయం డ్రైవర్లు పొందడం లేదు. ఇదే విషయాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తు చేశారు. సోమవారం రాహుల్ గాంధీ ఉబెర్ క్యాబ్ బుక్ చేసుకొని ఢిల్లీలో ప్రయాణించారు. ఉత్తరప్రదేశ్ ఎటాహ్‌కు చెందిన డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయత్‌లో 11 నిమిషాల పాటు మిగతా 2లో..

## కొన ఊపిరితో ఉండగా వైద్యురాలిపై అత్యాచారం

**తీవ్రంగా ప్రతిఘటించి ఓడిపోయిన యువతి**
**పోస్ట్‌మార్టమ్ నివేదికలో పలు కీలక విషయాలు**
**వైద్యురాలి హత్యాచార కేసు**
**నిందితుడికి లై డిటెక్టర్ పరీక్షకు అనుమతి**



కోల్‌కతా,ఆగస్ట్19(సూర్యవాస్తవం): జూనియర్ డాక్టర్ అభయపై కొన ఊపిరితో ఉన్నప్పుడే లైంగికదాడి జరిగినట్టు పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేల్చారు. గొంతునులమడంతో ఎములకు విరిగిపోయాయని తెలిపారు. ఒంటిపై మొత్తం 14తీవ్రమైన గాయాలున్నట్లు వెల్లడించారు. గొంతు ఎముకలు విరిగిపోయాయని, అభయ శరీరంపై కొరికిన గాట్లు, గోళ్లతో గీచిన గాయాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. బలవంతంగా లైంగిక దాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె మిగతా 2లో..




# 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

### శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం

4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం గొప్ప
ఉపాధి, సంపద సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలు
పలు కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ

చిత్తూరు,ఆగస్ట్19(సూర్యవాస్తవం): శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం అని చంద్రబాబు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ.. ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు. శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్‌లు వచ్చాయి. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. మిగతా 2లో..

## ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

న్యూఢిల్లీహైదరాబాద్,ఆగస్ట్19(సూర్యవాస్తవం): దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.. రక్షా బంధన్ ను పురస్కరించుకుని ప్రధానమంత్రి నరంద్రమోడీకి చిన్నారులు రాఖీ కట్టారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో పలు పాఠశాలల విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు.. వారితో కలిసి సరదాగా పండుగను జరుపుకున్నారు. ప్రధాని మోడీకి చిన్నారులు రంగు రంగుల రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ప్రధాని మోడీ.. రాఖీ వేడుకలకు సంబంధించిన చిత్రాలను, వీడియోలను ఎక్స్ లో షేర్ చేశారు.. తన యువ స్నేహితులతో కలిసి రక్షా బంధన్‌ని జరుపుకున్నందుకు సంతోషంగా ఉందంటూ.. ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.



## రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదు

**నీటిని పూర్తిగా వినియోగించుకునేలా ప్రణాళికలు**
**ఐదేళ్ల నుంచి జలాశయాన్ని పట్టించుకోలేదు**
**ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం**
**సోమశిల జలాశయం పరిశీలన**
**మంత్రులతో కలసి పరిశీలించిన సిఎం చంద్రబాబు**

నెల్లూరు,ఆగస్ట్19(సూర్యవాస్తవం): రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో.. ఇప్పుడు వ్యవసాయానికి గడ్డు పరిస్థితి వచ్చిందన్నారు. నెల్లూరు జిల్లా మిగతా 2లో..





## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

### కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్ మంత్రులు

హైదరాబాద్,ఆగస్ట్19(సూర్యవాస్తవం): కాంగ్రెస్ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 2లో..

## ఫైబర్‌నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డి సస్పెన్షన్

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ మాజీ ఎండీ మధుసూదన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ సోమవారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్ నెట్ కార్పోరేషన్‌లో అవినీతిని కప్పి పుచ్చుకునేలా మధుసూధన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని కూటమి సర్కార్ జీవోలో పేర్కొంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని మధుసూదన్ రెడ్డి మీద అభియోగాలు నమోదు అయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులను ఉద్యోగుల నియామకం చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే మధుసూదన్ రెడ్డి రికార్డులను ట్యాంపర్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. మధుసూధన్ రెడ్డి కేంద్ర సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించినట్టు పేర్కొన్న ప్రభుత్వం.. హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ జీవో జారీ చేసింది. పలువురు ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా మధుసూదన్ రెడ్డి వ్యవహరించారంటూ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. కాగా.., ÷బైర్ నెట్ కార్పోరేషనులో రూ. 800 కోట్ల మేర అవినీతి జరిగిందని ఏపీ సర్కార్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఫైబర్ నెట్‌లో జరిగిన అక్రమాలపై పూర్తి విచారణకు ఆదేశించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

## 'ఇందిరా' తరహాలోనే 'మమతా' బెనర్జీపై..!

### బీకాం విద్యార్థి.. అనుచిత వ్యాఖ్యలు..
### – వైరల్ అవుతున్న పోస్ట్.. కేసు నమోదు, అరెస్ట్



సూర్యవాస్తవం, ప్రత్యేక ప్రతినిధి: కోల్ కతాలో ట్రెయినీ డాక్టర్ హత్యాచారం నేపథ్యం లో సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుమారం చెలరేగు తుంది. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు మిన్నంటు తున్నాయి. ఈ అమానుషాన్ని ఖండిస్తూ సామాజిక వేదికలపై పెడు తున్న పోస్టులు దుమారం రేపడమే కాక వివాదాస్పద మవు తున్నాయి. ఈ దూరాగతాన్ని నిరాసిస్తూ ఓ విద్యార్థి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.. మాజీ ప్రధాని ఇందిరా తరహాలోనే మమతా బెనర్జీని కాల్చి చంపాలని ఓ విద్యార్థి 'ఇన్ స్టా గ్రామ్ వేదికగా పోస్టు చేయగా అది కాస్త వైరల్ అయి, దేశవ్యా ప్తంగా దుమారం చెలరేగుతుంది. ఈ పోస్టును చూసిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు సదరు విద్యార్థిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు బీకాం సెకండియర్ చదువు తున్నాడని చెప్పారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. క్రితిసోషల్ అనే ఇన్ స్టా గ్రామ్ ఎకౌంట్ లో మమతా బెనర్జీ దాడిని రెచ్చగొట్టేలా మిగతా 2లో..

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల మెరుపుదాడి

### దాడిలో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మృతి

శ్రీనగర్,ఆగస్ట్19(సూర్యవాస్తవం): జమ్మూ కశ్మీర్‌లో ఉదంపూర్ జిల్లాలోని దుదు ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగారు. ఈ దాడిలో సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారి మరణించారు. దుదు ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బెటాలియన్‌ను మరింతగా మోహరించేందుకు భారత సైన్యం చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో బెటాలియన్‌పై ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగి.. కాల్పులు జరిపారు. దీంతో సీఆర్పీఎఫ్ అధికారి మరణించారు. జమ్మూలోని కొండ మిగతా 2లో..

## సిఎం సిద్దరామయ్యకు తాత్కాలిక ఉపశమనం

### ఎలాంటి చర్యలు తీసుకో వద్దని హైకోర్టు ఆదేశం

బెంగళూరు,ఆగస్ట్19(సూర్యవాస్తవం): కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని ట్రయిల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్దరామయ్యను మిగతా 2లో..

## కలుషితాహారం తిని నలుగురు విద్యార్థుల మృతి

**వివిధ ఆస్పత్రుల్లో మరో 17మందికి చికిత్స**
**విచారణకు ఆదేశించిన సిఎం చంద్రబాబు**



అనకాపల్లి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): కలుషితాహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో నలుగురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో సమోసా తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో సోమవారం నలుగురు మృతి చెందారు. మృతి చెందిన విద్యార్థులను జాషువా, భవాని, శ్రద్ధ, నిత్యగా గుర్తించారు. మిగతా 23 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. నర్సీపట్నం ఏరియా మిగతా 2లో..

## ఏపీలో ఫాక్స్‌కాన్ భారీ పెట్టుబడులు

### మంత్రి నారా లోకేశ్‌తో ప్రతినిధి బృందం భేటీ
### పెట్టుబడులకు సూత్రప్రాయ ఒప్పందం

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ఏపీలో భారీగా పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం, సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది. ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్స్‌కాన్ బృందానికి లోకేశ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ మిగతా 3లో..



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## 'ఇందిరా' తరహాలోనే 'మమతా' బెనర్జీపై..!

మొదటిపేజీ తరువాయి..

కామెంట్లు ఉన్నాయి. ఇందిరా గాంధీ హత్య తరహాలోనే మమతా బెనర్జీపైనా కాల్పులు జరపాలని, ఒకవేళ ఈ ప్రయత్నంలో విఫలమైనా తానేమీ నిరుత్సాహపడబోనని సదరు స్టూడెంట్ రాసుకొచ్చాడు. అంతేకాదు, ఈ నెల 9న కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో హత్యాచారానికి గురైన బాధితురాలి పేరు, ఫొటోలను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. దీంతో సీఎంపై హత్యాయత్నానికి, అల్లర్లకు రెచ్చగొట్టడం, అత్యాచార బాధితురాలి వివరాలను బయట పెట్టడం తదితర నేరాల కింద స్టూడెంట్ ను అరెస్టు చేసినట్లు కోల్ కతా పోలీసులు తెలిపారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల మెరుపుదాడి

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలకు భారత సైన్యం శ్రీకారం చుట్టింది. ఆ ప్రదేశంలో సీఆర్పీఎఫ్ పోస్ట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహకాలు చేస్తుంది. అందులోభాగంగా సీఆర్పీఎఫ్ బెటాలియన్.. సోమవారం ఆ ప్రాంతానికి చేరుకుంది. ఈ విషయాన్ని పసిగట్టిన ఉగ్రవాదులు.. సీఆర్పీఎఫ్ బృందంపై మెరుపు దాడికి దిగారు. మరోవైపు ఈ ఏడాది జూన్ నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఈ దాడుల్లో పలువురు భారత సైన్యానికి చెందిన అధికారులే కాక.. జమ్మూ కశ్మీర్ పోలీసులు సైతం భారీ సంఖ్యలో మరణించారు. ఈ దాడులకు తామే బాధ్యులమంటూ ఇప్పటికే పాకిస్థాన్‌కు చెందిన జై షే మహమ్మద్ జేబు సంస్థ కాశ్మీర్ టైగర్ ప్రకటించిన విషయం విధితమే. ఇక జులై 8వ తేదీ కతువా జిల్లాలో ఆర్మీ కాన్వాయిపై ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు ఆర్మీ సిబ్బంది మరణించారు. అలాగే జులై 6వ తేదీ కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఉగ్రవాద దాడుల్లో ఆరుగురు తీవ్రవాదులు మృతి చెందగా, ఇద్దరు సైనికులు సైతం మృతి చెందారు. రాష్ట్రంలో ఉగ్రవాద దాడులు మరింత పెరగడంతో.. వాటిని అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా రాష్ట్రంలో ఉగ్రవాద దాడుల నిర్మూలనకు కఠిన చర్యలు అవలంభించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. దీంతో బీజేపీ కీలక నేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే ఇండియా కూటమిలోని కీలక నేతలు రాహుల్, ప్రియాంక తదితరులు సైతం ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. అలాంటి వేళ.. ఎక్కడ ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది.

## క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. డ్రైవర్ తన సమస్యలను రాహుల్ గాంధీకి వివరించారు. ఆ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు స్పష్టమైన విధానాలను రూపొందిస్తామని రూపొందించి న్యాయం చేస్తాయి అని' రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'డ్రైవర్లకు సామాజిక భద్రత ఉండటం లేదు. రైడ్స్ అంత ఈజీగా బుక్ కావడం లేదు. బుక్ అయిన తక్కువ కమిషన్ వస్తోంది. తక్కువ వేతనంతో జీవనం కొనసాగిస్తున్నాం. ఒకానొక సందర్భంలో సొంత ఊరికి వెళదామని అనుకున్నా. క్యాబ్



రాహుల్ గాంధీ వివరించారు. ఆ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఇండియా కూటమి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. 'తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం వల్ల క్యాబ్ డ్రైవర్లు లాంటి చిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఇది దేశంలోని కార్మికుల పరిస్థితికి అద్దం పడుతోంది. ఉబెర్ కారులో ప్రయాణించే సమయంలో డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తో ఇదే విషయం మాట్లాడా. తర్వాత అతని కుటుంబాన్ని కలిశాను. క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించా. డ్రైవర్లు అహో రాత్రులు కష్టపడతారు. డ్రైవర్లు ఎలాంటి పొందుపు చేయరు. కుటుంబ భవిష్యత్ కోసం ఏమి కూడబెట్టరు. క్యాబ్ డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన విధానాలు నడిపి ఢిల్లీలో జీవించడం కష్టమని తెలిసింది అని' క్యాబ్ డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్ రాహుల్ గాంధీకి వివరించారు.రాహుల్ గాంధీ రైడ్ ముగిసిన తర్వాత డ్రైవర్ పిల్లలకు బహుమతి అందజేశారు. ఆ మరుసటి రోజు క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో రాహుల్ గాంధీ భోజనం కూడా చేశారు. క్యాడ్ డ్రైవర్ల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలు డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని అనుకుంటున్నాయి. ఆ విధానం దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరతాం అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. డ్రైవర్ల జీవన ప్రమాణ స్థాయి పెంచేందుకు కృషి చేస్తామని రాహుల్ గాంధీ భరోసానిచ్చారు. ప్రతిపక్ష నేత హామీతో క్యాబ్ డ్రైవర్ల ఒకింత సంతోషంగా ఉన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకుర్, రాజేభోస్లే, బిప్లబ్



కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా... జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు. తెలంగాణలో కే కేశవరావు తమ పదవులకు, పార్టీలకు రాజీనామాలు చేశారు. దాంతో దేశవ్యాప్తంగా మొత్తం 12 రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీ స్థానాలకు సెప్టెంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అభిషేక్ మనుసింఘ్వీని రంగంలోకి దించారు. దాంతో ఇవాళ ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఆయన అసెంబ్లీకి వెళ్లారు. అక్కడ తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సింఘ్వీకి స్వాగతం పలికారు. ఆయన మెడలో పూలమాల వేసి, కాంగ్రెస్ కండువా కప్పి సత్కరించారు.

## కొన ఊపిరితో ఉండగా వైద్యురాలిపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు.ఆ సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయని సామాచారం.. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా.. ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. సెమినార్ హాల్‌లోని పోడియం దగ్గర ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన నిందితుడు సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్/లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు కలకత్తా హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు సీబీఐ వర్గాలు సోమవారం వెల్లడించాయి. మంగళవారం అతడికి ఈ పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఆగస్టు 9న వెలుగులోకి వచ్చిన ఈ దారుణం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆగస్టు 8వ తేదీ రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఈ అఘాయిత్యం జరిగింది. ఈ ఘటనలో సివిక్ వాలంటరీ సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవడంతో కేసును సీబీఐకి అప్పగిస్తూ ఆగస్టు 13న కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో ఆమెపై సామూహిక అత్యాచారం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. లేదా నిందితుడి వెనుక ఎవరైనా ఉండి ఉంటారనే వార్తలు వినిపించాయి. ఈ క్రమంలోనే నిజానిజాలు తెలుసుకునేందుకు సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు అనుమతినివ్వాలని న్యాయస్థానానికి సీబీఐ కోరింది. తాజాగా అందుకు అంగీకరించిన కోర్టు.. కేసు తదుపరి విచారణను ఆగస్టు 29వ తేదీకి వాయిదా వేసింది.

# 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు




మొదటిపేజీ తరువాయి..

శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. ' శ్రీసిటీ ఐజీబీసీ గో÷-డలెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లనివాతారవణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించు కోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది. కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాలు ఇచ్చారు. ప్రస్తుతం ఇంటింటికీ నీరు, విద్యుత్, ÷బైర్ నెట్ అందిస్తున్నాం. గ్యాస్ మాత్రమే కాకుండా ఏసీ కూడా పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.




## సిఎం సిద్దరామయ్యకు తాత్కాలిక ఉపశమనం

మొదటిపేజీ తరువాయి..

ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను నిలిపి వేయాలంటూ సీఎం సిద్దరామయ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌పై సింగిల్ బెంచ్ జడ్జి హేమంత్ చందన్‌గౌడ్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎం సిద్దరామయ్య తరపు న్యాయవాదీ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలను వినిపించారు. ఆ క్రమంలో ఆగస్ట్ 29వ తేదీ వరకు సీఎం సిద్దరామయ్యను ఎలాంటి విచారణ జరప వద్దని న్యాయమూర్తికి వివరించారు. దీంతో న్యాయవాది సింఘ్వీ వాదనలతో సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన గౌడ్ ఏకీభవించారు. దీంతో ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకో వద్దని ఆదేశించింది. మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో సీఎం సిద్దరామయ్య ప్రమేయం ఉందంటూ.. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం తదితరులు.. ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రత్యేక కోర్టుకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాత్ ఆగస్ట్ 17వ తేదీన అనుమతి ఇస్తూ.. ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను వెంటనే రద్దు చేయాలంటూ సిఎం సిద్దరాయమ్య.. సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను సోమవారం సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ విచారించారు. సీఎం సిద్దరామయ్యను ఆగస్ట్ 29వ తేదీ వరకు ప్రాసిక్యూషన్ చేయకూడదదంటూ సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ ఆదేశించారు. దీంతో సీఎం సిద్దరామయ్యనకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లు అయింది.



## కలుషితాహారం తిని నలుగురు విద్యార్థుల మృతి

మొదటిపేజీ తరువాయి..

ఆసుపత్రిలో ఏడుగురు, అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై డీఈవో అప్పారావు విచారణ చేపట్టారు. అనకాపల్లిలోని అనాథాశ్రమంలో చుట్టపక్కల ఉన్న చిన్నారు చదువు కుంటుంటారు. ఈ క్రమంలో ఆదివారం కలుషిత ఆహారం తిని నలుగురు మృత్యువాతపడగా.. దాదాపు 27 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం ఆహారంతో పాటు సమోసాలను చిన్నారులు తిన్నారు. ఆ వెంటనే విద్యార్థులు



అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో వెంటనే ఆశ్రమ నిర్వాహకుడు వాళ్లను ఇంటికి పంపించి వేశారు. ఇంటికి వెళ్లిన వెంటనే నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా మారింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ వారు మృతిచెందారు. మిగిలిన విద్యార్థులు నర్సీపట్నం, అనకాపల్లి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురైన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటన తనను కలచి వేసిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడించారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది విద్యార్థులకు సరైన వైద్యం అందిచాలని అధికారులను ఆదేశించానన్నారు.కైలాసపట్నం ఫుడ్ పాయిజన్ కేసుపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విద్యార్థుల మృతిపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన ఆమె... అనకాపల్లి జిల్లా కలెక్టర్, కేజీహెచ్, నర్సీపట్నం ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అధికారులను అప్రమత్తం చేసిన హోం మంత్రి వంగలపూడి అనిత. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ డిఈఓ పెన్నాడ అప్పారావు, ఎంఈఓ పి రామారావుసహా పోలీసులు అధికారులు ఈ దుర్ఘటపై దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదు

మొదటిపేజీ తరువాయి..

పర్యటనకు వెళ్లిన ఆయన.. సోమశిల ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్మాద, రాక్షస పాలన నుంచి బయటకు వచ్చామన్న ఆయన.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్య్రం వచ్చిందని అందరూ హాయిగా ఉన్నారని చెప్పారు.



ప్రజాస్వామ్యంలో బాధ్యత గుర్తెరిగి పని చేయాల్సిందే. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పడిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత ఏపీలో ఆగస్టులోనే రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నారు. 70శాతం ప్రాజెక్టుల్లో నీళ్లు వచ్చాయి. నీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చంద్రబాబు అన్నారు. డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పని చేస్తారా? గేటు పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధాన్యతలు తెలిసిన ప్రభుత్వమిది. కష్టాలున్నా.. ఖాళీ ఖజానా ఉన్నా.. ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత మాది. పాత రోజులు మరిచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పని చేయాలి. సకాలంలో పనులు పూర్తి చేయాలి. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లపై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చు పెట్టినా కొన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవి. రుషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. జిల్లాలోని సోమశిల జలాశయం వద్ద దెబ్బ తిన్న ఆఫ్రాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఆఫ్రాన్ పరిస్థితి, మరమ్మతులు చేయాల్సిన తీరును అధికారులు వివరించారు. సోమశిల నుంచి కండలేరు జలాశయానికి నీరు వెళ్లే కాలువను చంద్రబాబు పరిశీలించారు. కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి అధికారులకు వివరించారు. అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్ సౌండ్ లేకపోవడంతో అధికారుల తీరులో మార్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులలో నిర్లక్ష్యాన్ని సహించ నన్నారు. ఇక నుంచి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో సోమశిల చాలా కీలకమైనదని.. ఐదేళ్ల నుంచి జలాశయాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. గతంలో నీటి కొరత ఉన్నా రైతుల కోసం 25 టీఎంసీల నీటిని వదిలామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి పైన ఉన్న ప్రాజెక్టులు నీటితో నిండాయని.. శ్రీశైలం నుంచి నీటిని తీసుకు వస్తామన్నారు. సోమశిలలో కొన్ని గేట్లు తుప్పు పట్టాయని? ఆఫ్రాన్ దెబ్బతిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. నీటి ప్రాముఖ్యత తనకు బాగా తెలుసని.. గతంలో సంగం, నెల్లూరు బ్యారేజ్‌లు 90 శాతం పూర్తి చేశామన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోవడంతో ఆ నీరు అంతా సోమశిలపై పడి.. ఆఫ్రాన్ దెబ్బతిందన్నారు. గతంలో ఏ ఎన్నికల్లో కూడా నెల్లూరు జిల్లాలో ప్రజలు ఇంతటి తీర్పు ఇవ్వలేదన్నారు. టీడీపీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలు చూశానన్న ఆయన.. ఇంతటి తీర్పు ఎప్పుడూ రాలేదన్నారు. గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కరువు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటామన్నారు. 692 టీఎంసీల నీటి నిల్వ రాష్ట్రంలో ఉందని.. 20 ఏళ్ల తర్వాత డ్యామ్‌లు ఆగస్ట్ లోనే నిండాయన్నారు. కృష్ణా బేసిన్‌లో కూడా నీరు సమృద్ధిగా ఉందన్నారు. నీరు ఒక సంపద అని.. దీనికి కాపాడేందుకు ప్రభుత్వంతో పాటూ ప్రజలు కూడా సహకరించాలన్నారు. సోమశిల మరమ్మతులకు రూ.95 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పారు. గుండ్లకమ్మ గేట్లు పోతే పట్టించుకోలేదు.. కాంట్రాక్టర్ కు డబ్బులు ఇవ్వలేదు. అందుకే పనులు జరగలేదన్నారు. సోమశిల మరమ్మతు పనులను వర్షాలు వచ్చే లోగా పూర్తి చేశామన్నారు. కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళితే.. పోలీసుల ద్వారా పట్టుకొస్తామన్నారు. అధికారులు కూడా బాధ్యతగా మెలగాలన్నారు.పాత విధానాలు మార్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సర్వే రాళ్లకే రూ.700 కోట్లు? జగన్ ఖర్చు పెట్టారని.. ఋషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారని.. దానిని ఏమి చేయాలో తెలియడం లేదని సీఎం విమర్శలు గుప్పించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టారని చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పోలవరం వెళ్లారని.. ఇప్పుడు సోమశిలకు వచ్చారన్నారు. 'మూడేళ్ళ నుంచి సోమశిలపై మాకు భయంగా ఉందని.. సోమశిల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇక్కడికి వచ్చినపుడు.. హై లెవెల్ కెనాల్ గురించి చెప్పామని.. ఇప్పుడు దానిపై దృష్టి పెట్టారని మంత్రి వెల్లడించారు. పొంగూరు, పడమటి నాయుడు పల్లి రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వమని అధికారులకు ఆదేశించారని తెలిపారు. సోమశిల గేట్లు ఉంటాయా లేదా అనే అనుమానం మాకు ఉందని.. అందుకే ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారని మంత్రి స్పష్టం చేశారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

# సంపాదకీయం

## విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు అండదండలు ఏవీ !

దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది. ఎంతచదువు చదివినా అందుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదు. ఉపాధి అవకాశాలు కూడా దక్కడం లేదు. బతకడమెలా అన్నది ఇప్పుడు వేధిస్తున్న సమస్య. దీంతో యువతలో అనేకులు అమెరికా తదితర యూరప్ దేశాలు తరలి వెళుతున్నారు. విదేశాల్లో అవకాశాలు లేవన్న ప్రచారం జరుగుతున్నా.. పట్టించుకోకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఆకలి వారిని పరుగులు పెట్టిస్తోంది. బాధ్యతులు నిలువనీయడం లేదు. దీంతో అప్పులు చేసి విదేశాల్లో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు సంపాదించాలన్న పట్టుదలతో దేశం వీడుతున్నారు. వీరికిచ్చే రుణాలు కూడా భారం అవుతు న్నాయి. ఈ క్రమంలో అమెరికా చదువులు..డాలర్ కలలు కల్లలవుతున్నాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు దక్కకపోవడంతో చాలామంది అమెరికా తదితర దేశాలవైపు చూస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకుని..అక్కడే ఏదో ఉద్యోగం చేసుకుని స్థిరపడాలన్న కాంక్ష ఏటేటా పెరుగుతోంది. దీనికితోడు దేశంలో దారుణంగా పరిస్థితులు ఉంటున్నాయి. ఏటా దాదాపు రెండున్నర లక్షలమంది ఉన్నత చదువులకు అమెరికాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందడం లేదు, బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడం లేదు. నిజానికి ఇది కూడా ఓ ప్రహసనంగా మారింది. ఫీజులకు అసవరమైన మొత్తాన్ని, ఇతరత్రా ఖర్చులను బ్యాంకులు నేరుగా ఇచ్చివుంటే విద్యార్థులకు బాధలు తప్పేవి. ప్రభుత్వ విధానాలు, బ్యాంకుల సక్రమంగా పనిచేసివుంటే.. బ్యాంకు రుణాల కోసం, చదువుల ఖర్చులు కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. ఈ విషయంలో కేంద్రం తీరు దారుణంగా ఉంది. విదేశాల్లో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఉదారంగా రుణాలు ఇచ్చే పథకాలు రావాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ పరంగానే కన్సల్టెన్సీ సాయం అందాలి. వారికి అమెరికా నిబంధనల మేరకు అసవరసమైన ఆర్థిక సాయం, టెక్నికల్ సాయం అందాలి. సులువుగా అమెరికా వెళ్లి చదువుకుని వచ్చేలా చూడాలి. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఇకపోతే నానా తంటాలు పడి వీసా సంపాదించి ..అమెరికా లాంటి దేశాలకు వెళ్లే క్రమంలో అమెరికా వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ విధానాలు తెలుసుకోక పోవడం వల్ల చాలామంది మోసపోతు న్నారు. దీనికితోడు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిన కన్సల్టెంట్లు కూడా వీరి ఆత్రుతను సొమ్ముచేసుకుని సరైన గైడెన్స్ ఇవ్వడం లేదు. విదేశీ చదువుల కోసం ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకొనేందుకు ఎన్నో రోజుల కష్టం.. వీసా వచ్చిందని విదేశాల్లో వాలిపోయినా, అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పలేక ఎయిర్‌పోర్టు నుంచే స్వదేశానికి తిరిగుటపా కట్టాల్సి రావడం ఎంతగా కుంగదీస్తుందో అర్థం చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. విదేశాల్లో చదువులు,ఉద్యోగాలకోసం ఎన్నో కలలు కని, వాటిని సాకారం చేసుకొనేందుకు ఎంతో కష్టపడి తీరా అవకాశం లభించాక కొందరు చేజేతులా వాటిని కోల్పోతున్నారు. గతవారం అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో స్వదేశం రావాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా అమెరికాలో ప్రవేశించాక అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు విద్యార్థులను పేరు, తలిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, ఏ వర్సిటీలో ఏ కోర్సు చదవబోతున్నారు, ఎక్కడ ఉంటారు వంటివిషయాల్లో ఆరా తీస్తారు. ఆర్థిక స్థితిగతులు, ఆదాయ వనరులు, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటి వాటిపైనా ప్రశ్నలేసి ఆరా కూపీ లాగుతారు. అవసరమైతే అకౌంట్లు తీసి చూస్తారు. వాటికి ఓపికగా సమాధానాలు చెప్పాలి. ఈ నేపథ్యంలో అమెరికా వెళ్లే విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా కోసం ఎంతోకొంత రుణం తీసుకుని ఆ తరవాత బ్యాంకుల్లో బ్రోకర్ల ద్వారా డబ్బులు జమచేయడం...వీసా రాగానే బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం వంటివి జరుగుతున్నాయి. అమెరికా వెళ్లేముందు ఫైనాన్షియల్ ప్రూఫ్స్, ఆథరైజేషన్ లెటర్లు, లోన్ డాక్యుమెంట్లు వంటివన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. తన వద్దలేవని చెప్పడంతో వెనక్కి పంపించారు. బ్యాంక్ నిల్వను చూపించని వారికి ఇదే పరిస్థితి తలెత్తింది. ఉన్నత విద్య కోసం అమెరికాకు క్యూ కడుతున్న ఇండియన్ స్టూడెంట్స్‌కు విద్యార్థులకు అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు ఇలా కూపీ లాగా షాక్ ఇస్తున్నారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేకపోవడం, సోషల్ మీడియా పోస్టులు, బ్యాంకు ఖాతా లావాదేవీలు కూడా ఇమ్మిగ్రేషన్ అధికారులు చెక్ చేస్తారని గుర్తించాలి. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో ఉంటే వెనక్కి పంపుతారని గుర్తించాలి. వివిధ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు లభించి వాటిలో చేరేందుకు వెళ్లినప్పటికీ ఇమ్మిగ్రేషన్ చెక్ చాలా ముఖ్యమని గుర్తించాలి. ఇమిగ్రేషన్ అధికారులు అడిగిన ప్రశ్నలకు కొందరు ఆంగ్లంలో సరిగా సమాధానాలు చెప్పగలగాలి. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సూటిగా చెప్పాలి. ఆగస్టు, సెప్టెంబరు నుంచి మొదలయ్యే ఫాల్ సీజన్‌కు వెళ్లే విద్యార్థులు అన్ని సక్రమంగా ప్రిపేర్ అయి ఉండాలి. వీసా మంజూరు కోసం ఎలాంటి తప్పుడు ధృవపత్రాలను సమర్పించకూడదు. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉద్యోగం చేయకూడదు. అలాంటి విషయాలు కూడా ఎవరితోనూ చర్చించకూడదని సూచిస్తున్నారు. చదువుకునే వర్సిటీ, కోర్సు గురించి పూర్తి వివరాలు తెలుసుకుని సమాధానం చెప్పగలగాలి. అలాగే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించి, తక్కువ వడ్డీకి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అన్ని రకాల సహాయసహకారాలు ప్రభుత్వం నుంచి అందేలా చూడాలి.

## తిరుమలలో మొదలైన ప్రక్షాళన

### స్వామివారిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల

తిరుమల,ఆగస్ట్19(సూర్యవాస్తవం): టీటీడీలో ప్రక్షాళన స్పష్టంగా కనపడిందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా టిటిడి నడుచుకుంటోందని అన్నారు. గతంలో పోలిస్తే మార్పులు జరుగుతున్నాయని అన్నారు. తిరుమల శ్రీవారిని సోమవారం మంత్రి పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. క్యూ లైనల్లో భక్తులకు టీటీడీ అన్నపానియాలను నిరంతరంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ధర్మపరిరక్షణలో భాగంగా తిరుమలలో మార్పు మొదలైందని వివరించారు. టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాల పట్ల భక్తులు కూడా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూడా మార్పు స్పష్టంగా కనపడతుందని అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ భావ వ్యక్తికరణను వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వానికి కూడా ప్రశ్నించే అవకాశం ప్రజలకు దక్కిందని వివరించారు. రాష్ట్రంలో పలు చోట్ల కొంతమంది వ్యక్తుల్గ÷ల్స్ దగ్ధం చేయడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించిందని చెప్పారు. ఇకపై గ÷ల్స్ సంరక్షణ బాధ్యత ఆ శాఖ విభాగాధిపతిదేనని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.



## ఏపీలో ఫాక్స్‌కాన్ భారీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీలు కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఏపీలో ఫాక్స్‌కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. సీఎం చంద్రబాబు చొరవతో 2014 నుండి 2019 వరకు ఏపీకి వచ్చిన అనేక కంపెనీల్లో ఫాక్స్‌కాన్ కూడా ఒకటని లోకేశ్ గుర్తు చేశారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజాప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో ఫాక్స్‌కాన్ ప్రధాన భూమిక పోషించాలని మంత్రి ఆకాంక్షించారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




## ఇంద్రకీలాద్రి, శ్రీశైలంకు పోటెత్తిన భక్తులు

విజయవాడ,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ప్రసిద్ధి పుణ్యక్షత్ర ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు రెండవ రోజు కొనసాగుతున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా అన్ని ఆర్జిత సేవలను ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో పవిత్రోత్సవాలు జరుగతుండటం ఆనవాయితీగా వస్తోంది. ఏడాది కాలంలో ఆలయానికి ఎటువంటి అపరివితం జరిగిన వాటిని శుద్ధి చేసే కార్యక్రమంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు ఆలయంలోని దేవతామూర్తులు అన్నిటికీ పవిత్ర



ఉత్సవాల సమర్పణ చేస్తారు. మంగళవారం పూర్ణాహుతితో పవిత్ర ఉత్సవాలు ముగియనున్నాయి. శ్రావణమాసంలో నూతన వధూవరులకు ఉచిత ఆశీర్వచనం ప్రసాదాన్ని ఆలయ యాజమాన్యం అందిస్తోంది. ఇకపోతే నంద్యాల జిల్లాలోని శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణ పౌర్ణమి పైగా సోమవారం కావడంతో భారీగా భక్తజనం తరలివచ్చారు. ఈ క్రమంలో శ్రీ స్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టనుంది. నిన్న,నేడు భక్తులకు స్పర్శ దర్శనానికి కూడా అవకాశం కల్పించడంతో భక్తుల రద్దీ పెరిగింది.

## ఆధునికతకు అనుగుణంగా నూతన పారిశ్రామిక విధానం

### ఏపీ ఐడీపీ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపుగా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన అవసరముందన్న ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం (2024-29) రూపకల్పనకు కసరత్తు చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించనున్న నేపథ్యంలో పరిశ్రమల శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ పారిశ్రామిక అసోసియేషన్ల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు కలెక్టర్ సృజన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పారిశ్రామిక వర్గాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానం (2015-20), పారిశ్రామిక విధానం (2023-27), పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, ఎంఎస్‌ఎంఈలు, పారిశ్రామిక అనుమతులు, భూ కేటాయింపులు, సిక్ యూనిట్లకు మద్దతు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ తదితరాలపై చర్చించారు. స్థానిక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, కళాశాలలతో పారిశ్రామిక యూనిట్ల అనుసంధానం, కొత్త సాంకేతికతలు, పరిశ్రమల కార్యకలాపాలకు అవసరమయ్యే ముడి సరుకు సక్రమ సరఫరా, పారిశ్రామిక క్లస్టర్లు-వసతులు, పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెటింగ్, గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్ (జీఈఎం), ఈ-ప్రొక్యూర్‌మెంట్ తదితర అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి. సమావేశంలో పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధుల వెలిబుచ్చిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, ఫ్యాప్సియా ప్రెసిడెంట్ వి.మురళీకృష్ణ, మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ప్రతినిధి కనకదుర్గ, ఏపీఐఐసీ జెడ్ఎం కె.సీతారాం, వీఐఈఎంఏ ప్రతినిధి టీవీ నాగేశ్వరరావు, డీఐఏ ప్రతినిధి ఎల్.జయరాజు, ఏపీఎంఎస్‌ఎంఈఐఏ ప్రతినిధి రామచంద్రరావు, డీఐసీసీఐ ప్రతినిధి టి.రాజు, ఫ్లైయాష్ బ్రిక్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధి కేవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ వ్యవస్థని భ్రష్టు పట్టించిన జగన్

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విజయవాడ,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని గత ఐదేళ్లలో వైసీపీ భ్రష్టు పట్టించిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న 100పడకల హాస్పిటల్ భవనాన్ని, ల్యాబ్స్, డయోగ్నస్టిక్,సెంటర్లని మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి , ధనుంజయ రెడ్డి కనుసన్నల్లో గత ప్రభుత్వంలో మొత్తం వ్యవస్థను నడిపించారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లలో ఈఎస్ఐ హాస్పిటల్స్ జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని హెచ్చరించారు. దళారీ వ్యవస్థ కారణంగా భారీ స్థాయిలో కుంభకోణాలు జరిగాయని విమర్శలు చేశారు. వైఎస్సార్ బీమాలో జరిగిన అవినీతిపైన విచారణ జరిపిస్తామని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నాయకుల మీద కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని మంత్రి వాసంశెట్టి సుభాష్ గుర్తుచేశారు. చంద్రబాబుతో సహా అందరూ కడిగిన ముత్యం లాగా బయటకు వచ్చారని చెప్పారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తను చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని భయపడి అసెంబ్లీకి రావడం లేదని అన్నారు. జగన్‌కి ఆ 10 స్థానాలు కూడా ఉండవని తేల్చిచెప్పారు. చివరికి ఆ పార్టీలో మిగిలేది జగన్ ఒక్కడేనని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శలు చేశారు.

## 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తాం

### ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన నేషనల్ కాన్ఫరెన్స్

శ్రీనగర్,ఆగస్ట్19(సూర్యవాస్తవం): జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ సందడి మొదలయ్యింది. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం శ్రీనగర్‌లో తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఆర్టికల్ 370తోపాటు 35ఏని పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు. వీటితోపాటు మరో 10 అంశాలను మేనిఫెస్టో జాబితాలో పొందు పరిచారు. ప్రజా భద్రత చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. అలాగే రాజకీయ ఖైదీలను విడుదల చేస్తామని తెలిపారు. భారత్, పాక్ మధ్య నిలిచిపోయిన చర్చలను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుక బడిన మహిళలకు ఏడాదికి 12 గ్యాస్ సిలెండర్లు అందజేస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాశ్మీర్ పండిట్లకు పూర్వ వైభవం తీసుకు వస్తామని తెలిపారు.

## మాజీ ఆర్మీ చీఫ్ సుందరరాజన్ కన్నుమూత

చెన్నై,ఆగస్ట్19(సూర్యవాస్తవం): ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ సుందరరాజన్ పద్మనాభన్ ఇకలేరు. 83 ఏళ్ల పద్మనాభన్ వృద్ధాప్య సంబంధ అనారోగ్యంతో సోమవారం ఉదయం తమిళనాడు రాజధాని చెన్నైలోని తన నివాసంలో



కన్నుమూశారు. పద్మనాభన్ 2000 సంవత్సరం నుంచి 2002 వరకు రెండేళ్లపాటు ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2002 డిసెంబర్ 31న సుందర రాజన్ ఆర్మీ చీఫ్‌గా పదవీ విరమణ చేశారు. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాకముందు ఆయన సౌతర్న్ కమాండ్‌లో జనరల్ కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. మొత్తానికి 1960 నుంచి 2002 వరకు ఆయన 43 ఏళ్లపాటు ఆర్మీకి సేవలు అందించారు. పద్మనాభన్ ఇండియన్ ఆర్మీ 19వ చీఫ్‌గా పనిచేశారు. ఆయన 1940 డిసెంబర్ 5న కేరళ రాజధాని తిరువనంతపురంలో జన్మించారు.

## వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సాంఘిక సంక్షేమ శాఖ వర్క్ షాప్‌లో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించడంలో సాంఘిక సంక్షేమ శాఖ పనితీరు కీలకమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలి, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏ సౌకర్యాలు లేని రోజుల్లోనే కష్టపడి చదివి అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ మహనీయులయ్యారని కొనియాడారు. ప్రతి హాస్టల్లో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ఫొటోలుండాలి, వారి స్ఫూర్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. ఉద్యోగులు కష్టపడి పనిచేసి మెరుగైన ఫలితాలు తీసుకురావాలని అన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి హామీ ఇచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో భుజంగరావుకు బెయిల్

హైదరాబాద్,ఆగస్ట్19 : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుకు నాంపల్లి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యం కారణంగా తనకు బెయిల్ మంజూరు చేయాలని భుజంగరావు వేసిన పిటిషన్ ను విచారించిన ధర్మాసనం 15 రోజుల పాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాలు లేకుండా హైదరాబాద్ వదిలి వెళ్లరాదని ఆదేశించింది. కాగా, తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావును పోలీసులు మార్చి 23న అరెస్టు చేశారు. బెయిల్ కోసం పలుమార్లు అభ్యర్థించగా.. ఆ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. ఇటీవల భుజంగరావుకు గుండె సంబంధిత సమస్య కారణంగా బెయిల్ మంజూరైంది. ఈ కేసులో తొలుత మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును అరెస్టు చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం మేరకు పంజాగుట్ట పోలీసులు అదనపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులను అదుపులోకి తీసుకున్నారు.

## చిన్న సింగన పల్లెలో పౌర్ణమి సందర్భంగా శ్రీరామునికి ఘనంగా పూజలు

దువ్వూరు, సూర్య వాస్తవం : పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో శ్రీ సీతారాములకు ఘనంగా పూజలు నిర్వహించారు.



గ్రామంలో భక్తులు సోమవారం రాత్రి ఏడు గంటల నుంచి శ్రీ సీతారాముల ఆలయం వద్ద భక్తులు పసుపు, కుంకుమ, పూలు, కర్పూరం తీసుకొచ్చి స్వామిని పూజించి, శ్రీరామ జయరామ జయ జయ రామ అని 101సార్లు పలికి అనంతరం కర్పూరంతో మంగళ హారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జె.సి.బి వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

పుల్లంపేట సూర్య వాస్తవం పుల్లంపేట మండలం అప్పయ్య రాజుపేట గ్రామపంచాయతీకి చెందిన అణపాల చంద్ర నూతనంగా



కొనుగోలు చేసిన జె.సి.బి వాహనాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, సింగమాల మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,లగడి గణపతిరాజు జీ.కే సుబ్బారెడ్డి, ఫోలు ప్రేమ కుమార్, జంధ్యం సుబ్రహ్మణ్యం,దొంతు శివయ్య, ఆకే పాటి సుధాకర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, తొండాపు ఈశ్వర్ నాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు.

- రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందిన వైనం అభినందించిన గౌరవ జిల్లా కలెక్టర్, ఎస్పీలు.

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం
రాష్ట్రస్థాయిలో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల మార్చ్ ఫాస్ట్





లో ప్రతిభ చూపిన అన్నమయ్య జిల్లా స్కౌట్ విద్యార్థులను సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి కలెక్టర్ ద్వారా అభినందనలు పొందిన వారిలో రామసముద్రం మండలం ఏపీ మోడల్ స్కూల్ స్కౌట్ విద్యార్థి ఎస్ నిజాముద్దీన్, గాలివీడు మండలం నూలివీడు జిల్లా పరిషత్ హైస్కూల్ గైడ్ విద్యార్థినిలు భవిత, నసీబ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకొని రోల్ మోడల్ గా ఎదగాలని ఆకాంక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన మార్చ్ ఫాస్ట్ లో ప్రతిభ చూపి జిల్లాకు పేరు తేవడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తన కార్యాలయంలో ప్రతిభ చూపిన స్కౌట్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మార్చ్ ఫాస్ట్ నందు ప్రతిభ చూపి రాష్ట్ర డిజిపి నుంచి ప్రశంసా పత్రాలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టేళ్ల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
పొట్టేళ్ల దాడిలో మహిళ తీవ్ర గాయపడ్డ సంఘటన ములకలచెరువు మండలంలో సోమవారం వెలుగు చూసింది. ఘటన పై బాదితురాలి కుటుంబ సభ్యులు, మదనపల్లె సర్వజన భోధన ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు .. మండలం లోని బురకాయలకోట ప్ ం చా య్ ం తీ , ఎర్రగుడివారి పల్లెకు చెందిన వెంకట రమణారెడ్డి భార్య సిద్ధమ్మ(55) గొర్రెలను మేపుకొని జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో



సోమవారం ఉదయం గొర్రెల మందలో రెండు పొట్టేళ్లు పొట్లాడుకుంటుండగా వెళ్లి అడ్డు కుంది. అగ్రహంతో ఉన్న పొట్టేళ్ళు ఆమె మీదనే దాడి చేయడంతో కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడింది. కుటుంబీకులు వెంటనే బాదితురాలిని చికిత్స కోసం 108లో మదనపల్లె సర్వజన బోధనాసుఅస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించారు. దీంతో బాధితురాలు ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది.

## వైసిపి పై నిందలు వెయ్యడం మానుకోండి: మాజీ ఎంఎల్ఏ శ్రీదేవి

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):
పత్తికొండ మండలం హోసూరు తెలుగుదేశం పార్టీ నేత శ్రీనివాసులని టిడిపి పార్టీ వారే చంపారని పోలీసులు తేల్చినప్పటికీ మంత్రి లోకేష్ ఇంతవరకు ఎందుకు ట్వీట్ చేయలేదని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ప్రశ్నించారు. వైసిపి పై నిందలు వేయడం మానుకొని అభివృద్ధి పనులు చేస్తూ, పార్టీలో అంతర్గత కలహాలు తగ్గించి హత్యాకాండను ఆపితే మంచిదని మంత్రి లోకేష్ కి సూచించారు. కర్నూల్ లోని స్వగృహంలో సోమవారం నాడు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ.... 5 రోజుల క్రితం పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో టిడిపి నాయకులు వాకాటి శ్రీనివాసులు హత్య కేసులో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వైసిపి నాయకులు హత్య చేశారని ట్విట్టర్లో పోస్ట్ చేయడం జరిగింది..మరి హత్య చేసిన వారు ఏ పార్టీ వారు ఇప్పటికైనా తెలుసుకోవాలని ట్విట్టర్ లో పెట్టిన తప్పుడు వార్తను డిలీట్ చేసి ఇప్పటికైనా నిజం తెలుసుకుని చంపింది మీ టిడిపి పార్టీ వారని ట్విట్టర్లో ఇప్పుడు స్పందించాలని అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు దాడులు ఇకనైనా ఆపాలని తెలియజేశారు. అలాగే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా వాస్తవం తెలుసుకోకుండా వైసిపి పార్టీ మీద ఆరోపణలు చేయడం మంచిది కాదని ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర హోం మంత్రి అనిత వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. రాష్ట్రంలో అరాచకాలు ఆపి అభివృద్ధి పాలన కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై జరిగిన హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):
కలకత్తాలోని ట్రైన్ వైద్యురాలిపై జరిగిన హ త్యాచార ఘటనకు నిరసనగా




సోమవారం ఆర్డిటి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పత్తికొండనాలుగు స్తంభాల కూడలి వద్ద ధర్నా చేశారు. ఆర్ డి టి ఏరియా టీమ్ లీడర్ రెహానా మాట్లాడుతూ కలకత్తాలోని ట్రైనీ వైద్యురాలి పై అలాగే అమ్మాయిలపై అగత్యాలను పాల్పడే నేరస్తులను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలన్నారు. ఆడిటి రీజినల్ డైరెక్టర్ సరస్వతి, ఓబులేషు,ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు విద్యార్థులు నీలు పాల్గొన్నారు.

## కోడుమూరులో భారీ వర్షం .

### -రైతు మోములో ఆనందం.

కోడుమూరు (సూర్య వాస్తవం ):
కోడుమూరు పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.



ఎండిపోతున్న కొన్ని పంటలకు ఈ వర్షం రాకతో ఎంతో మేలు కలిగింది. గత పదిహేను రోజులుగా ఎండలు తీవ్రం కావడంతో పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. దీంతో రైతు ముఖల్లో దిగులు ఏర్పడింది. ఉల్లి, పత్తి, మొక్కజొన్న, వేరుశెనగ పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. సోమవారం ఎట్టకేలకు వర్షం కురవడంతో రైతు ముఖాల్లో చిరునవ్వు ఏర్పడింది. ఈ వర్షం రాకతో రైతు హర్షం వ్యక్తం చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రతకు అల్లాడిన ఈ వర్షం రాకతో ప్రజలు సేద తీరుతున్నారు. ఈ వర్షం రాకతో కాలువలు నిండి రోడ్ల పైకి వర్షం రావటం తో ప్రజలు, వాహనాదారులు తడుస్తూనే వారి గమ్యాలకు చేరుకున్నారు.

## రాజుల చెరువులో మామిడి చెట్లు నాటిన ఘనుడు

అన్నమయ్య జిల్లా ( రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు మండలంలోని మండలంలోని సూరపు రాజు పల్లె గ్రామం పొట్టి రాజు గారి పల్లె పరిధిలోని రాజుల చెరువులో సర్వేనెంబర్ 18/48,18/49,18/50, లోని మూడు ఎకరాలలో బుడుగుంట పల్లి గ్రామానికి చెందిన ఒక నాయకుడు దౌర్జన్యంగా రాత్రుల సమయంలో మామిడి చెట్లు నాటిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా పొట్టి రాజు గారి పల్లి గ్రామస్తులైన పందేటి శివరామరాజు సూరపు రాజు పల్లి సర్పంచ్ దోమ్మ రాజు సుబ్రహ్మణ్యం రాజు ,పి శంకర్రాజు ,రవి కుమార్ రాజు, రఘురామరాజు తో పాటు పదిమంది గ్రామస్తులు విలేకరులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల చెరువు మొత్తం 84 ఎకరాలు ఉన్నదని అందులో అన్ని వర్గాలవారు చెరువులు ఆక్రమణ చేసి చెట్లు నాటుకోవడం జరిగిందని ఇది అంతా పట్టా భూమిని వారు అన్నారు. ఇందులో గ్రామ విఆర్ఓ చేతివాటం ప్రదర్శించి అక్రమంగా చెట్లు నాటిన వారికి సహకరించినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ఈ సమస్యపై రైల్వేకోడూరు డిప్యూటీ తాసిల్దార్ కు రాతపూర్వకంగా తెలియజేశామని సర్వేరు వీఆర్వోలు పంపి విచారణ చేపడతామని గ్రామస్తులు విలేకరులకు తెలిపారు.



## శానిటేషన్ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలి -ఏఐటీయూసీ

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య ఉద్యోగులు కార్మికుల సమస్యలు పై సోమవారం నాడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ ఎన్ .కృష్ణయ్య ఏఐటియుసి తాలూకా నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు జి. నెట్ కంటయ్య ఎం. రంగన్న ఏఐటియుసి తాలూకా గౌరవ అధ్యక్షులు బి.మాదన్నలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్ క్రిష్ణయ్య మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తున్నరు .అ వేతనాలు కూడా నెల నెల సక్రమంగా ఇవ్వడం లేదన్నారు .శానిటేషన్ కార్మికులకు జీవో నెంబర్ 549 ప్రతి కార్మికులకు నెలకు 16 వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా తక్కువ జీతాలు ఇస్తున్నారని ఐదు నెలలు గా జీతాలు చెల్లించుకుంటే వారి కుటుంబాలు ఎలా గడపాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సెక్యూరిటీ గార్డ్స్ కు జీవో నెంబర్ 43 ప్రకారం 11000 జీతం రావాల్సి ఉంటే తక్కువ జీతం ఇస్తున్నారనీ వారు కూడా వేతనాలు సక్రమంగా రాక ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఈఎస్ఐ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మికులకు నాలుగు వారాంతపు సెలవులు, క్యాజువల్ సెలవులు, జాతీయ పండుగ సెలవులు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం కార్మికులకు కేటాయించిన సెలవులను తక్షణమే ఇవ్వాలని , కమ్యూనిటీ హెల్త్




సెంటర్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు నెలనెల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆసుపత్రి ఉద్యోగ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి దేవయ్య ఎంజి ఆనంద్ కుమార్ శశి కళ, నరేష్, లక్ష్మి ,సుంకులమ్మ, విశాల తదితరులు పాల్గొన్నారు

## రాయలసీమ జోన్ కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు..

రాజంపేట సూర్య వాస్తవం
రాజంపేటలో సోమవారం రాయలసీమ జోన్ కన్స్యూమర్ పోరం అధ్యక్షులు మేకల దర్బార్ భాష ఆధ్వర్యం లో నియోజకవర్గం కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు జరిగింది. అధ్యక్షులుగా దార్ల శ్రీనివాసులుఆచారి,ఉపాధ్యక్షుడిగా పెయ్యాలశివ,



ఉపాధ్యక్షుడిగా ఆలీ అక్బర్ ఆలీ షేర్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా వారు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసి ఫైల్ ను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మేకల దర్బార్ భాష మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ ఆదేశాల మేరకు ఈ రోజు రాజంపేట, రాయచోటి,మదనపల్లె లల్లో నియోజకవర్గం కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడాలని, 1986లో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డులను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచు కోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నంబరు సరి చూసుకోవాలని సూచించారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే ముందు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు,మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తప్పకుండా రశీదు పొందాలని సూచించారు. మోసానికి గురైతే కన్జూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయాలనీ సూచించారు. రాజంపేటకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని వెల్లడించారు

## ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడును

### - తాహాశీల్దార్ జీవన్ చంద్ర శేఖర్

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్టు19:
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఫిర్యాదుదారులకు నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించబడుతుందని తాహాశీల్దార్ జీవన్ చంద్రశేఖర్ తెలిపారు, సోమవారం ఆయన స్థానిక తాహాశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( గ్రీవెన్స్ సెల్) ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించబడునని ఆయన తెలిపారు, కావున మండల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తాహాశీల్దార్ కార్యాలయమునకు వచ్చి తమ ఫిర్యాదులు అర్జీ రూపంలో తెలియజేసి సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు, మండలంలోని శేషయ్య గారి పల్లెకు చెందిన తవారిపల్లె మంజుల సర్వే నంబర్ 452లో గల గ్రామనార్థం గల భూమిలో శేషయ్య గారి పల్లె వాసులందరికీ అప్పట్లో ఐదు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు, అయితే తన ఐదు సెంట్ల స్థలంలో ఇంటిని అలాగే ఇంటి చుట్టూ ప్రహరీవా ల్ నిర్మించుకోవడం జరిగిందని అయితే తమ పక్క ఇంటివారు తమపై దౌర్జన్యం చేస్తున్నారని తమ ప్రహరీ వారి స్థలంలో ఉందని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మా ఐదు సెంట్లలోని మేము ఇంటి నిర్మాణం చేసుకున్నామని అయినప్పటికీ వారు ఇవేమీ పట్టించుకోకుండా గొడవకు వస్తున్నారని మా ఇంటి స్థలానికి హద్దులు నిర్ణయించి ఇవ్వాలని ఆమె తాహాశీల్దార్ ను కోరడం జరిగింది, అదేవిధంగా చెన్నూరు సరస్వతి నగర్ కు చెందిన అనుగోలు పార్వతి అనే మహిళ తమ ఇంటి ముందు రస్తా లేదని ముందు వారు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ సమస్యను తీర్చాలంటూ ఆమె తాహసశిల్దార్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సమస్యలపై స్పందించిన తహశీల్దార్ జీవన్ చంద్రశేఖర్ అర్జీదారులతో మాట్లాడుతూ, గ్రామనార్థం, గ్రామ కంఠం కు సంబంధించిన భూములైన, ఇంటి స్థలాలైన ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని కార్యదర్శులకు తెలియజేయాలని ఆయన వారికి సూచించారు, గ్రామ కార్యదర్శులు ఇంటి పన్నులు, నీటి పన్నులు వసూలు చేస్తారు కాబట్టి




అక్కడ సమస్యలు ఎక్కువగా వారికే తెలిసి ఉంటాయని, ఆయా సమస్యలను వారు పరిష్కరించగలరని ఆయన అర్జీదారులకు తెలిపారు, ఏవైనా కొలతలకు సంబంధించి ఉంటే ఆయా రికార్డులను బట్టి అధికారులు కొలతలు వేస్తారే తప్ప, నోటి మాటలతో నాకు ఇంత స్థలం ఉంది, అంటే కుదరదని ఆయన తెలిపారు, కాగా ఈ సమస్యలపై అర్జీదారులు కార్యదర్శి కలవడం జరిగిందని ఇది మాకు సంబంధించిన సమస్య కాదనితహశీల్దార్ వద్దకు వెళ్లాలని సూచించినట్లు వారు తెలియజేశారు, అయినప్పటికీ అటు రెవిన్యూ అధికారులు ,ఇటు గ్రామపంచాయతీ అధికారులు ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపకపోవడంతో ప్రజలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు, అటు గ్రామపంచాయతీ అధికారుల వద్దకు వెళితే, తాహాశీల్దార్ కార్యాలయానికి వెళ్లాలని, ఇటు తాహాశీల్దార్ కార్యాలయానికి వెళితే గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలని చెప్పడంతో ప్రజలు సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు.

## చర్చి బంగ్లా పై కూల్చివేతకు ప్రయత్నం, అడ్డుకున్న ముగ్గురికి గాయాలు, రెండు గంటలపాటు ప్రధాన రహదారిలో బైఠాయింపు

అన్నమయ్య జిల్లా ( రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వేకోడూరు పట్టణంలోని నడిబొడ్డున ఉన్న లూథరన్ చర్చి బంగ్లా



కూల్చివేతకు ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తిమోతి అలియాస్ పోలిన సుబ్బరాయుడులు తీవ్రంగా ప్రయత్నాలు చేశారని నివాసముంటున్న కూని చంద్రయ్య, వేడుక రత్నం, తీలం మేరీలు ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామున నాలుగు జెసిబి యంత్రాలు, నాలుగు ట్రాక్టర్లతో 50 మంది మద్యపానప్రియలతో దాడులు చేసేందుకు ప్రయత్నించి ప్రహరీ గోడను కూల్చి బంగ్లా వద్దకు రాగానే నివాసాలు ఉ ంటున్న వారు తిరుగుబాటు చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారి సుబ్బరాయుడు కుమారుడు అతని కుమారుడు అనుచర బృందం ఒక్కసారిగా పారిపోయినట్లు వారు పేర్కొన్నారు. అదే సందర్భంలో ఉన్న కూతవేటు దూరంలో ఉన్న పోలీస్ స్టేషన్ వెళ్లగా అక్కడున్న పోలీస్ సిబ్బంది మేము ఏమైనా మీకు కాపలా దారులమా అని బదులు ఇవ్వడంతో, వెంటనే స్థానిక అల్లూరి విగ్రహం వద్ద దాదాపు రెండున్నర గంటల పాటు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ తీవ్ర స్థాయిలో నిలిచిపోయింది. అయినా కొంతమంది పోలీసులు సర్దుబాటు చేసేందుకు ప్రయత్నం చేయగా ఎటువంటి రాజీకీ ఒప్పుకోలేదని మొండిగా బైటాయించడంతో ఎట్టకేలకు రెండు గంటల తర్వాత సిఐ 1 రావడం వారిని బ్రతిమిలాడిన ఒప్పుకోకపోవడంతో జోక్యం చేసుకున్న సిఐ 2 వెంకటేశ్వర్లు వారిని ఎట్టకేలకు హామీ ఇవ్వడంతో సర్దుబాటు మణిగింది. అయితే పూర్తిస్థాయిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అర్ధరాత్రిలో బంగ్లా పై దాడులు చేయడం ఏంటని పట్టణంలో ప్రజలు బహిరంగంగా విమర్శించారు. ముఖ్యంగా ప్రయాణంలో ఇరుక్కున్న ప్రయాణికులు క్రైస్తవులు చేస్తున్న ధర్నాకు సంఘీభావం పలకడంతో ఎట్టకేలకు ట్రాఫిక్ ను పునరుద్ధంపచేసి నిందితులపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు వివరించారు. ఏది ఏమైనప్పటికీ 1853వ సంవత్సరంలో నిర్మించడం అత్యంత పురాతనమైన ఈ బంగ్లాను కొంతమంది దురుద్దేశంతో చర్చి పెద్దలు అతి తక్కువ ధరకు విక్రయించారని, అదియు పెండింగ్ రిజిస్ట్రేషన్ అవ్వడంతో ఒరిజినల్ డాక్యుమెంట్ లేకుండా మోసపూరిత డాక్యుమెంట్లను సృష్టించి గుర్తుతెలియని యువకునికి రిజిస్ట్రేషన్ చేసినట్లు ప్రతులను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పజెప్పిన ఎటు ఎటువంటి పరిస్థితుల్లో చర్చి బంగ్లా వైపు కన్నెత్తి చూస్తే తప్పక ఉద్యమాలు చేసి రక్షించుకుంటామని అన్నారు. అదేవిధంగా ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, ప్రముఖ



పారిశ్రామికవేత్త తల్లెం రమణారెడ్డిలు పరిశీలించి బాధితులకు తప్పక న్యాయం చేస్తామని వారు అన్నారు. ముఖ్యంగా నిజాయితీ రిజి స్టేషన్ పత్రాలు ఉంటే అర్ధరాత్రి సమయంలో ఎందుకు దౌర్జన్యంగా దాడులు చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే అరవ శ్రీధరకు స్థానికులు విన్నవించారు. అదేవిధంగా సిఐ తో మాట్లాడి మాట్లాడి బాధితులకు తప్పక న్యాయం చేస్తామని అరవ శ్రీధర్ హామీ ఇచ్చారు.

## 25 న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి అండర్ 14 - 16 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు (సూర్య వాస్తవం): భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల 25న ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో అండర్ 14, అండర్ 16 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై అష్మర్ భాష తెలిపారు. అండర్ 14 విభాగంలో బాలబాలికలకు ట్రియాథ్లోన్ 60 మీ, లాంగ్ జంప్, హై జంప్, ట్రియాథ్లోన్ (%దీ%) 60 మీ, లాంగ్ జంప్, బ్యాక్ త్రో, ట్రియాథ్లోన్ (%జ%) 60 మీ, లాంగ్ జంప్, 600 మీ, కిడ్స్ జావెలిన్ అండర్ 16 విభాగంలో బాలబాలికలకు 60 మీ, 600 మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో క్రీడలలో పందెములు నిర్వహించబడునని వివరించారు. పోటీలలో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని సెప్టెంబర్ నెల 14,15,16వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపీగా చేపడుతారని తెలిపారు. ఇందులో 12 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెనని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉ ంటుందని, విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని వివరించారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## శ్రీ వాసవీ గోల్డ్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణంలోని గవిని సర్కిల్ ఆదర్శ నగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ వాసవీ గోల్డ్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, కాంప్లెక్స్ లోని లిఫ్ట్ ను బుశెట్టి



రామ్మోహన్ రావు, నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారు అంగళ్ల వీధిలా ఇరుకుగా కాకుండా విశాలంగా, వినియోగదారులకు, వ్యాపారులకు అనువుగా వున్న ఈ ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి గోల్డ్ మార్కెట్ అసోషియేషన్ సభ్యులు బుసెట్టి రాజశేఖర్, బసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సురేష్, శివ శంకర్ రెడ్డి, ఏం సుధాకర్ రెడ్డి, డిష్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో శ్రావణ పూర్ణిమ వేడుకలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ పూర్ణిమ రాఖీ పండగ సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో



ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, గోపూజ గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమాలు చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, శిష్య బృందంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రతనాల స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక పాత మార్కెట్ లోని శ్రీ లలితాదేవి మరియు శ్రీ రతనాల వెంకటేశ్వరస్వామి (అన్నా చెల్లెలు) మందిరంలో సోమవారం శ్రావణమాస పౌర్ణమి మరియు శ్రవణా నక్షత్రం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ మూలవిరాట్టులైన శ్రీ రతనాల వెంకటేశ్వర స్వామి వారికి, శ్రీ లలితాదేవి అమ్మవారికి విశేష పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా



మంగళహారతి నిర్వహించారు. అనంతరం 108 మంది మహిళలచే సామూహికంగా జాజి పూలతో సహస్ర నామార్చన, మరియు శ్రీ రతనాల వేంకటేశ్వర స్వామి వారికి కుంకుమతో సహస్ర నామార్చన కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దొంగ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పెద్దపల్లి సర్వే నెంబర్ 892/2 లోని స్థలాన్ని పరిశీలించిన కడప ఆర్డీఓ

సిద్దవటం సూర్యవాస్తవం
పెద్దపల్లి సర్వే నెంబర్ 892/2 లోని స్థలానికి దొంగ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాధవరం -1 గ్రామ ప్రజలు కడప ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. సిద్ధవటం మండల పరిధిలోని పెద్దపల్లి రెవిన్యూ పొలం సర్వే మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వేంకటేశ్వరపురం గ్రామంలో నబర్ 892/2 నందు గత 38 సంవత్సరాల నుండి శ్రీ వీరబ్రంహేంద్ర స్వామి గుడికి సంబంధించిన స్థలంలో గ్రామస్తులు బ్రంహంగారి ఆరాధన మహెూత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు, దసరా సందర్భంగా పార్వేట ఉత్సవం నిర్వహించేవారు. అలాగే దగ్గరలో ఉన్న ఎంపియూపి స్కూల్ పిల్లలు ఆటస్థలంగా ఉపయోగించుకుంటూ గుడికి, బడికి పై స్థలాన్ని వాడుకుంటున్నారు. స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించు కునేందుకు దొంగ పాత్రలు సృష్టించి గతంలో ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుపడి జిల్లా కలెక్టర్ కు, తహసీల్దార్ కు, అర్జీలు సమర్పించారు. ఈ నేపథ్యంలో సదరు భూమికి సంబందించి జూన్ 7 2023 న సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మళ్ళీ ఈమధ్య కాలంలో మఠం చుట్టూ ఉన్న రాతి ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కొందరు తొలగించారు. గ్రామస్తులు అడగగా 7మంది గ్రామస్థుల పైన ప్రైవేటు కేసులు పెట్టినారు జూలై 15 2024న బండి ఓబులేసు పేరున జూలై 22 2024న జనపాటి వెంకటరమణ పేరున, సోమవారం జొన్నదుల వెంకట సుబ్బయ్య పేరున స్పందన కార్యక్రమం కడప కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించగానే సోమవారం కడప ఆర్డీఓ, తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో లు సమస్యలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐ, వీఆర్వో ను అడిగి వివరాలను తెలుసుకొన్నారు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్మశానానికి వెళ్లేందుకు కూడా ఇదే స్థలంలో నుండి వెళ్లాలని ఆ దారి తప్ప వేరే దారి లేదని గ్రామస్తులు ఆర్డీఓ దృష్టికి తెచ్చారు.



# అమ్మ పేరు మీద ఒక చెట్టు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అమ్మ పేరు మీద మొక్కలు నాటడం ద్వారా నేడు ప్రజలు తమ తల్లిని, భూమాతను గౌరవిస్తారనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరు మీద మొక్కలు నాటి హరిత అనంత ధ్యేయంగా ముందుకు సాగాలని గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్



కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గ్రీన్ ఆర్మీ బిఎస్ఆర్ సిల్వ్ సంయుక్తంగా నిర్వహించిన అమ్మ పేరు మీద మొక్క పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీ ప్రమీలమ్మ ఆర్డిటి విశాల ఫెర్రర్ నరసింహారెడ్డి మరియు గ్రీన్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీలమ్మ మాట్లాడుతూ%శా% ప్రతి ఇంటికి ఓ పండ్ల మొక్క ఉండాలి తద్వారా ఆ చెట్లల్లో కాసే పండ్లు పక్షులకి ఉపయోగపడాలి అది హరిత అనంతకు దారి తీయాలి అని పేర్కొన్నారు. ఇప్పటికే 22 వేల పండ్ల మొక్కలు 21 గ్రామాల్లో మరియు అనంతనగరంలో బడి పిల్లలకు వారి తల్లిదండ్రులకు అనంత ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ పండ్ల మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణ బాధ్యత వారు తీసుకునే విధంగా దాన్ని గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనంతపురం ప్రతినెల రాకింగ్ పద్ధతిలో బాగోగులు చూసుకుంటారని తెలిపారు. 45 రోజుల క్రిందట గ్రీన్ ఆర్మీ మొదలుపెట్టిన ఈ కార్యక్రమం పొద్దు మరో 45 రోజులు కొనసాగుతుంది ఈ 90 రోజుల్లో సుమారు 32 లక్షల రూపాయలు విలువచేసే పండ్ల మొక్కలు పంచడం నాటడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

అనంతపురం (సూర్య వాస్తవం):
అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ని జిల్లా ఎస్పీ పి.జగదీష్



సోమవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ కలెక్టర్ కార్యాలయంకు వెళ్లారు. కలెక్టర్ ని కలిసి మొక్కను అందజేశారు. అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు.

## టెక్స్ టైల్స్ పార్కు పునః ప్రారంభించండి

పామిడి రూరల్ (సూర్య వాస్తవం ):
పట్టణంలో ఉన్నటువంటి టెక్స్టైల్ పార్కు ని ప్రారంభించాలని జనసేన పార్టీ నాయకులు పార్టీకుల సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పామిడి పట్టణంలో చాలామంది నిరుద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు ఎలాగైనా శాసనసభ్యులు గుమ్మనూరు జయరాము అధికారులు చొరవతో టెక్స్టైల్



పార్కులను ప్రారంభించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వడ్డే రాము .సూరి .అనిల్. షేక్షావలి ఖాదర్ .లక్ష్మీదేవి. తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు

అమరావతి, సూర్యవాస్తవం:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్ర బాబును కలిసి పార్టీ మహిళా నేతలు మాజీ మంత్రి పీతల సుజాత, జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ ద్వాక్రా-అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, కంభంపాటి శిరీష, పలువురు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సీఎం వారికి ధన్యవాదాలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.





# బడాబాబులకు కాదు, చిరు వ్యాపారులకు.. రుణాలు ఇవ్వండి..

### విజయవాడలో , హాకర్ల ధర్నా.. సిపిఎం నేత సిహెచ్ బాబురావు మద్దతు.. మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

విజయవాడ, సూర్యవాస్తవం:-
నగరంలో వేలాది మందిగా ఉన్న వీధివ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వాల ఉత్తర్వులకు అనుగుణంగా చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడ హాకర్స్ అండ్ తోపుడుబండ్ల




యూనియన్ ఆధ్వ ర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన జరిగింది. ధర్నా నిర్వహించారు. తదనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్రకు వినతిపత్రం సమర్పించారు. చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాబురావు, సిఐటియు నేతలు ఏ వెంకటేశ్వరరావు, దుర్గా రావుతదితరులు ప్రసంగించారు. నేతలు ఇరువురూ మాట్లాడుతూ.., కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పన పేరుతో బడా కార్పొరేట్లకు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. స్వయం ఉపాధితో జీవిస్తున్న చిరు వ్యాపారులను వేధిస్తున్నారని ఆరోపించారు. నూతన ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. కానీ కొందరు అధికారులు, అధికార పార్టీ నేతలు వీధి వ్యాపారులను వేధించడం సరికా దన్నారు. బడా కంపెనీలకు ప్రోత్సా హకాలు కాదు, చిరు వ్యాపారులకు అందివ్వాలన్నారు. వీధి వ్యాపారుల వలన చౌకైన ధరలకు వినియోగదారులకు అన్ని రకాల సరుకులు, పళ్ళు, కూరగాయలు లభిస్తున్నాయని తెలిపారు. వీధి వ్యాపారులకు, చట్టబద్ధంగా రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వాలు జీవోలు విడుదల చేశాయని తెలిపారు. కానీ ప్రభుత్వ యంత్రాంగం వాటిని పట్టించుకోవటం లేదన్నారు. అందుకు భిన్నంగా హాకార్లను వేధిస్తున్నాయన్నారు. స్వానిధి, ముద్ర తదితర పథకాలు అందరికీ అందటం లేదని, సబ్సిడీతో కూడా రుణాలు చిరు వ్యాపారులకు మంజూరు చేయా లన్నారు. వీధి వ్యాపారుల నుండి 200 రూపాయలు




చొప్పున వసూలు చేసి కూడా గుర్తింపు కార్డులుహొఇవ్వకుండా కాలయాపన చేయటం తగదన్నారు. చట్ట ప్రకారం ప్రతి రెండు నెలలకు టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం జరిపి వీధి వ్యాపారులు, అసోసియేషన్ లను భాగస్వాములు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

తక్షణమే కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. వీధి వ్యాపారులు గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలని, అధికార పార్టీ నేతలు, అధికార యంత్రాంగం దయా దాక్షిణ్యాల పై ఆధార పడే పరిస్థితి లేకుండా చేయాలన్నారు. అట్టడుగు వర్గంలో, నిరుపేదలుగా ఉన్న వారికి జీవనోపాధికి అవకాశం కల్పిస్తున్న వీధి వ్యాపారుల రంగానికి అన్ని విధాల తోడ్ప డాన్నారు. సంపద సృష్టించే శ్రామికులను, చిరు వ్యాపారులను ప్రభుత్వాలు గుర్తించి తగు సహకారం అందించాలన్నారు. వారిని ఆక్రమణదా రులుగా చూసే ధోరణి విడనాడాలన్నారు. నేడు జరిగిన ఆందోళన, ధర్నాలో సిఐటియు, యూనియన్ నేతలు మురళి, వెంకటేశ్వరరావు (భూలోకం),హా హేమంత్, సుబ్బారావు, లక్ష్మణ, ఎం.బాబూరావు, వెంకటరమణ, బాజి, రాము, సూరమ్మ తదితరులుపాల్గొన్నారు.

# దొంగ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

### పెద్దపల్లి సర్వే నెంబర్ 892/2 లోని స్థలాన్ని పరిశీలించిన కడప ఆర్డీఓ

సిద్దవటం సూర్యవాస్తవం
పెద్దపల్లి సర్వే నెంబర్ 892/2 లోని స్థలానికి దొంగ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాధవరం -1 గ్రామ ప్రజలు కడప ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. సిద్ధవటం మండల పరిధిలోని పెద్దపల్లి రెవిన్యూ పొలం సర్వే మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వేంకటేశ్వరపురం గ్రామంలో నబర్ 892/2 నందు గత 38 సంవత్సరాల నుండి శ్రీ వీరబ్రంహేంద్ర స్వామి గుడికి సంబంధించిన స్థలంలో గ్రామస్తులు బ్రంహంగారి ఆరాధన మహోత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు, దసరా సందర్భంగా పార్వేట ఉత్సవం నిర్వహించేవారు. అలాగే దగ్గరలో ఉన్న ఎంపియూపి స్కూల్ పిల్లలు ఆటస్థలంగా ఉపయోగించుకుంటూ గుడికి, బడికి పై స్థలాన్ని వాడుకుంటున్నారు. స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించు కునేందుకు దొంగ పాత్రలు సృష్టించి గతంలో ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుపడి జిల్లా కలెక్టర్ కు, తహసీల్దార్ కు, అర్జీలు సమర్పించారు. ఈ నేపథ్యంలో సదరు భూమికి సంబందించి జూన్ 7 2023 న సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిగా గుర్తించి బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మళ్ళీ ఈమధ్య కాలంలో మఠం చుట్టూ ఉన్న రాతి ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కొందరు తొలగించారు. గ్రామస్తులు అడగగా 7మంది గ్రామస్థుల పైన ప్రైవేటు కేసులు పెట్టినారు జూలై 15 2024న బండి ఓబులేసు పేరున జూలై 22 2024న జనపాటి వెంకటరమణ పేరున, సోమవారం జొన్నదుల వెంకట సుబ్బయ్య పేరున స్పందన



కార్యక్రమం కడప కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించగానే సోమవారం కడప ఆర్డీఓ, తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో లు సమస్యలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐ, వీఆర్వో ను అడిగి వివరాలను తెలుసుకొన్నారు. ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్మశానానికి వెళ్లేందుకు కూడా ఇదే స్థలంలో నుండి వెళ్లాలని ఆ దారి తప్ప వేరే దారి లేదని గ్రామస్తులు ఆర్డీఓ దృష్టికి తెచ్చారు.

# వరదల నివారణ లక్ష్యంగా ప్రాజెక్టులు

### వరదలప్రాంతాలపై అధ్యయనం చేపట్టాలి

రాజమండ్రి,ఆగస్ట్19( : ధవళేశ్వరం ఆనకట్ట కట్టడానికి ముందు ఆ ప్రాంతంలో తరచు గోదావరి నదికి వరదలు వచ్చేవి. తుపాన్లు గోదావరి జిల్లాల ప్రాంతంలో బీభత్సం సృష్టించేవి. సర్ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించడం ద్వారా ఆ ప్రాంతంలో విపత్తును నివారించగలిగారు. హైదరాబాద్ నగరంలో 1908లో వచ్చిన మూసీ వరదల తరువాత, అప్పటి నిజాం పాలకుడు, హైదరాబాద్‌కు శాశ్వత వరద నివారణ వ్యవస్థను, మంచినీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. పాలకుల దూరదృష్టికి ఇవి ఉదాహరణలు. ఇప్పుడు కూడా అనేక ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. అయితే వరదలను, విపత్తులను దృష్టిలో పెట్టుకుని నిర్మించడంతో పాటు, చెరువులను పునరుద్ధరించాలి.

పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా చెరువులను, కాలువలను మింగేస్తున్నారు. తెలంగాణలో నీటి పారుదల ప్రణాళికను ఇప్పుడిప్పుడే ఆధునీ కరిస్తున్నారు. నదులను, చెరువులను సంధానం చేయాలన్న వ్యూహంతో సాగుతున్నారు. ఎపిలో కూడా సిఎం చంద్రబాబు నాయుడు నీటిపారుదల రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే వరదలను నివారించేలా కాటన్ స్ఫూర్తిని ప్రదర్శిస్తే మంచిది. ఈ దశలో శాశ్వత చర్యలతో పాటు తాత్కాలికంగా నష్టపోయిన వారిని ఆదుకోవాల్సి ఉంది. అలాగే అన్నదాతలకు పరిహారం అందేలా చేయాలి. అప్పుడే మళ్లీ వారు వ్యవసాయంలోకి దిగాలన్న భరోసాతో ఉంటారు. పంటలు నష్టపోయిన వారిని ఉదారంగా ఆదుకుంటేనే మనకు భవిష్యత్‌తో మళ్లీ అన్నం పెట్టగలరు. అలాగే వరదలకు కారణమైన ఆక్రమణల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. వరదలకు వ్యాధులకు ఉన్న సంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. విషజ్వరాలతో పాటు అతిసార వంటి వ్యాధులు విజృంభించాయి. పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దోమలు పెరగడం, మంచినీరు అందుబాటులో లేకపోవడం ఈ పరిస్థితికి కారణం. ఈ పరిస్థితులు కొనసాగుతుండగానే మరోసారి గోదావరి విరుచుకుపడుతోంది. ఏటా వర్షాకాలంలో పరీవాహక ప్రాంతాలు వరద ముంపు ముప్పును ఎదుర్కొంటున్నారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో ప్రజానీకం మళ్లీ రక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇలా తరలివెళ్తున్న వారిలో అనారోగ్యానికి గురైన వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. అరకొరగా నిధులు కేటాయించడం, అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందిని పెంచకపోవడం, అవసరమైన మందులను సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ముంపు ప్రాంతాల ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడంతో పాటు, ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేయాలి. వరద పీడిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలి. పభుత్వాస్పత్రుల్లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి.



# పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 81 వినతులు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీలు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ 81 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణలు



ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీలు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

## బ్రహ్మ కుమారీల ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

నార్పల సూర్య వాస్తవం: మండల కేంద్రమైన నార్పలలో సోమవారం రక్షాబంధన్ సందర్భంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. నార్పలలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజశేఖరరెడ్డి పోలీసు సిబ్బందికి,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ





బుసగని నాగేశ్వరరావుకు,ఎంపిడిఓ దివాకర్ కు పరిపాలన అధికారిని ఉమ ,విద్యాధికారులు కృష్ణ య్య, నారపరెడ్డి,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,కస్తూర్బా ఎస్ ఓ నిర్మలకు బ్రహ్మ కుమారీ సునీత రాఖీ కట్టి సోదరభావం,రక్షాబంధనం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మల్లేశ్వరమ్మ,ప్రసాద్,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష ... రూ. 1500/- జరిమానా విధింపు

- ఈ మేరకు అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు తీర్పు వెలువరింపు
- బాధితురాలికి రూ. 1.50 లక్షలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ
- దర్యాప్తు అధికారి, స్పెషల్ పి.పి మరియు కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం 4 వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నాలుగేళ్ల కిందట జరిగిన




ఫోక్సో కేసులో ఒకరికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1500/- జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. అంతేకాకుండా బాధితురాలికి రూ. 1.50 లక్షలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై అనంతపురం 4 వ పట్టణ పోలీసు స్టేషన్లో 09-08-2020 తేదీన క్రైమ్ నంబర్: 449/2020, యు/ఎస్ 354(డి) 341,506 ఐ పీ సి, సెక్షన్ 7 ఆర్/డబ్లు 8 అఫ్ పోక్సో ఆక్ట్., కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై జమాల్ బాషా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడు గుడిమల్ల వినోద్ కుమార్ అలియాస్ మంగళ వినోద్ కి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1500/- జరిమాన

## మృతుడి కుటుంబ సభ్యులకు10 వేల రూపాయల ఆర్థిక సహాయం

హిందూపురం రూరల్ ఆగస్టు 19 (సూర్య వాస్తవం)
హిందూపురం మండలం గొల్లపురం గ్రామానికి చెందిన నంజుండప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న పరిగి దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాలస్వామి ఎంతో దృఢ సంకల్పంతో మృతుడి సభ్యులకు10 వేల రూపాయల ఆర్థిక సహాయంఅందించి మానవత్వాన్ని చాటుకున్నారు కులాలు మతాలు, ప్రాంతాలకు అతీతంగా దివ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల స్వామి వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు,ఇందులో భాగంగానే నిరుపేద కుటుంబానికి చెందిన నంజుండప్ప అనారోగ్యంతో మృతి చెందాడని వారి కుటుంబానికి ఆదుకోవాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఇందుకు స్పందించిన వేణుగోపాలస్వామి ట్రస్ట్ మేనేజర్ శివ ద్వారా మృతి చెందిన నంజుండప్ప కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు నగదు అందించారు ఆర్థిక సహాయం అందించిన దివ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు



## శ్రావణ పౌర్ణమి సందర్భంగా అభయ ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



రాజంపేట డివిజన్ ప్రతి నిధి సూర్య వాస్తవం

రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ వినాయక అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నందు శ్రావణ పౌర్ణమి రాఖీ పౌర్ణమి హాగ్రీవ జయంతి సందర్భంగా అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకం వడమాల పూజ ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు అని ఆలయ ధర్మకర్త పోతు గుంట రమేష్ నాయడుఒక ప్రకటన లో తెలిపారు.

## కోల్ కత్తా దురాగతంలో దోషులను కఠినంగా శిక్షించాలి: సయ్యద్ మెహతాజ్ బేగం

అన్నమయ్యజిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

సోమవారం స్థానిక రైల్వేకోడూరు నియోజకవర్గ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్‌హౌ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు పట్టణంలోనిపహటోల్ గేట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు




అక్కడి నుండి తిరిగి గాంధీ విగ్రహం వరకు కోల్కత్తా లో డాక్టర్ మోమిత కి జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ మానవ హక్కులను కాలరాస్తున్న మానవ మృగాల కు కఠిన శిక్ష పడే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వి వాంట్ జస్టిస్ అంటూ, అను నినాదంతో బహిరంగంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, రైల్వే కోడూరు సిటీ అధ్యక్షురాలు ఎం మంజుల, అన్నమయ్య జిల్లా ఓబీసీ సెల్ ఇన్చార్జి రమణ, షనవాజ్, మహమ్మద్ షాహిద్,జయరామయ్య పాల్గొన్నారు. క్రూర మృగాల నుండి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసారు.

## కూలిపోయిన వంతెనను పరిశీలించిన ఆర్ . ఆర్ రమేష్

పామిడి (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

పామిడి మండలం అనుంపల్లి గ్రామం నందు మొన్నటి రోజున కురిసిన భారీ వర్షానికి అనుంపల్లి నుండి ఇమాంపురం గ్రామానికి వెళ్లే దారిలో వంతెన






కూలిపోయి రాకపోకలకు ఇబ్బంది అయినది ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకుడు ఆర్ . ఆర్ రమేష్ మరియు అనుంపల్లి గ్రామానికి వెళ్లి కూలిన వంతెనను పరిశీలించి త్వరిత గతిన తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని వంతెన నిర్మాణానికి గల నిధులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తో మాట్లాడి విడుదల చేపిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామ టీడీపీ నాయకులు భాస్కర్ యాదవ్, కాయల మహేష్, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబును కోరిన సిబిఎన్ ట్రస్ట్ చైర్మన్ జి.అభినేత్ర

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం

విజయవాడ సీఎం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను ఉమ్మడి కడప జిల్లా నాయకులు సి బి ఎన్ ట్రస్ట్ చైర్మన్ జి అభినేత్ర మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ కోసం జి.అభినేత్ర కుటుంబం చేసిన సేవలకు సంబంధించిన పూర్తి వివరాలతో కలిగిన ఫైల్ను చంద్రబాబుకి అందజేసి ఎమ్మెల్సీ ఇతర నామినేటెడ్ పోస్టులను ఇచ్చి తమ కుటుంబానికి రాజకీయ భవిష్యత్తుని ఇవ్వాలని కోరడం జరిగిందని అభినేత్ర తెలిపారు సానుకూలంగా స్పందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



తప్పకుండా ఎమ్మెల్సీ లేదా ఇతర నామినేట్ పోస్టును ఇచ్చి అభినేత్ర సేవలను వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు అభినేత్ర అన్నారు కార్యకర్తలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీతో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల మరింత ఆత్మవిశ్వాసం తనలో పెంపుందే విధంగా చంద్రబాబు సంభాషణ తనను ఎంతగానో ఆకట్టుకుందని జి.అభినేత్ర అన్నారు

## ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీయడం అమానుషం ....!డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది పై తరచుగా దాడులు,అత్యాచారాలు, మానభంగాలు జరగడం అమానుషం, దురదృష్టకరం అని రాజ్యసభ మాజీ సభ్యులు, డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.కలకత్తాలో,దేశం లో అనేకచోట్ల డాక్టర్లపైనా,వైద్య






సిబ్బందిపైనా,మహిళల పైనా జరుగుచున్న దాడులకు నిరసనగా డాక్టర్ ఏస్ . ఎఫ్ భాషా ఆధ్వర్యాన సోమవారం వేంపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వివిధ కళాశాలల,పాఠశాలల విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకూ మానవత్వం నశించిపోతూ వున్నదని,రాక్షసత్వం ,క్రూరత్వం పెరిగిపోతున్నాయన్నారు. మహిళల మీద మానభంగాలు, హత్యాచారాలు,కీచక,దుశ్శాసన పర్వాలు పెచ్చుపెరిగిపోతున్నాయన్నారు.అర్ధరాత్రి ఆడబిడ్డ నడిరోడ్డు మీద నడుచుకుంటూ వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నారు మహాత్ముడు...... కానీ నేడు పట్టపగలు మహిళా ఒంటరిగా నడిరోడ్డు పై నడిచే పరిస్థితి లేదన్నారు. లిక్కరు,డ్రగ్స్,గంజాయి తదితర వ్యసనాలకు బానిసలైన మగాళ్లు మానవ మృగాలుగా మారి పోతున్నారు.వైద్యో నారాయణో హరి అన్నారు.ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలకు నేడు రాక్షణ లేదన్నారు.ఒకప్పుడు భగవంతునికి భక్తునికి ఎలాంటి అనుబంధం వుండేదో అలాంటి అనుబంధం డాక్టర్ రోగి మధ్య వుండేది. కానీ నేడు ఆ పవిత్ర బంధం తెగిపోయిందనీ డాక్టర్లు,ఆరోగ్య సిబ్బంది భయంతో విధులు నిర్వర్తిస్తున్నారు.కలకత్తాలో ఆర్ . జీ.కర్ ఆసుపత్రి లో పీజీ విద్యార్థిని పై జరిగిన మానభంగం ,హత్య మానవ జాతికి,మగజాతికి మాయని మచ్చ అని తులసి రెడ్డి ఆవేదన చెందారు.సమగ్ర,సత్వర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన భద్రతా చర్యలు, నిఘా చర్యలు చేపట్టాలనీ మద్యం,డ్రగ్స్,గంజాయి తదితర వ్యసనాలకు యువత లోనుకాకుండా ప్రభుత్వ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

అన్నిటికంటే ముఖ్యంగా సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి అన్నారు.ఈ ర్యాలీలో డాక్టర్ లక్ష్మీప్రియా, చక్రపాణి రెడ్డి,రమణా రెడ్డి,విజయభారతి, ఓబులరెడ్డి,సుష్మా, సుబ్రమణ్యం, అమర్,ఉత్తన్న, వేమా రాజా,బాళం సుబ్బరాయుడు,రాజు, మాస్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రతి క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా ఎన్నో విలువైన రూపాలను ఎప్పటికీ సజీవంగా నిలిపేది ఫోటో

కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో

మైదుకూరు సూర్య వాస్తవం

కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే గారి 185వ జయంతిని పురస్కరించుకుని మైదుకూరు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్



అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మైదుకూర్ కడప రోడ్ స్టేట్ బ్యాంకు వద్ద నుంచి అంకాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించి వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ముకుంద శివ, వైస్ ప్రెసిడెంట్ కుమార్ స్టూడియో కుమార్, సెక్రటరీ మహి స్టూడియో శీను, జనరల్ సెక్రటరీ సాహిత్య స్టూడియో గురప్ప, ట్రెజరర్ సహస్ర స్టూడియో బాలు గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రెసిడెంట్ ముకుంద శివ మాట్లాడుతూప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవంఆగస్టుహౌ19 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. లూయిస్ డాగ్యురే అభివృద్ధి చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్‌లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 న ప్రపంచ స్థాయిలో జరుపుకుంటారు. ఫోటో ద్వారా కథను చెప్పడానికి భావోద్వేగాలను వ్యక్తపరచడానికి మన చుట్టూ ఉన్న ప్రపంచ సౌందర్యాన్ని కాపాడడానికి ఒక అందమైన మార్గాన్ని చూపేది ఫోటో అని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఫోటోగ్రఫీ అనే అద్భుతమైన కళారూపానికి నివాళులు అర్పించే రోజు. మనమందరం ఇష్టపడే మరియు ఆదరించే వ్యక్తిగత ఫోటోలు ఉన్నాయి, కానీ కథను చెప్పే ఫోటోలు కూడా ఉన్నాయి. అవి మనకు ముఖ్యమైన కాలాల గురించి చెబుతాయి లేదా గ్రహం గురించి మరింత తెలుసుకోవడానికి వీలు కల్పిస్తాయి.ప్రతి క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా ఎన్నో విలువైన రూపాలను ఎప్పటికీ సజీవంగా నిలిపేది ఫోటోకాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోసీనియర్ ఫోటోగ్రాఫర్స్, ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్స్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది.

## టౌన్ బ్యాంక్ నూతన చైర్మన్ గా ఎన్నికైన బొగ్గుల సుబ్బారెడ్డి

అభినందించిన టిడిపి నాయకులు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన చైర్మన్ గా



సోమవారం బొగ్గుల వెంకట ససుబ్బారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఆయనకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వి.యస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, కామిశెట్టి బాబు, తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, నాయకులు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ టౌన్ బ్యాంక్ గత అధ్యక్షుడు వెల్లాల కుమార్ రెడ్డి పలు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో సోమవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి బలపరచిన తాను బరిలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని, ఈ సందర్భంగా ఆయనకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను 17 సంవత్సరాలు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేశానని, ప్రస్తుతం 12 మంది డైరెక్టర్లలో 8 మంది తనకు మద్దతు ఇచ్చారని, వారందరి సహాయంతో బ్యాంక్ ను అభివృద్ధి పరుస్తానని తెలిపారు.

## కొండపేట గ్రామంలో బలరామ పూర్ణిమ మహోత్సవం

బలరామకృష్ణులకు ప్రత్యేక అభిషేక పూజలు

చెన్నూరు కడప జిల్లా సూర్య వాస్తవం ఆగస్టు.19.

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం( ఇస్కాన్) కొండపేట గ్రామంలో





వెలసిన ఇస్కాన్ భజన కుటీరం భక్తులు నిర్వాహకులు సహకారంతో సోమవారం బలరామ పూర్ణిమ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. పౌర్ణమి నాడు బలరాముడు జన్మించడంతో కొండపేట గ్రామంలోని రామ మందిరంలో బలరామకృష్ణులకు ప్రత్యేక అలంకరణతో మందిరాన్ని ఏర్పాటు చేశారు.ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు మంగళ హారతి. ఉదయం5.30 నిమిషముల నుండి7.30 నిమిషముల వరకు జపం నిర్వహించారు. ఉదయం8.30 నిమిషముల నుండి11.15 వరకు భజన కీర్తన నిర్వహించారు. . అనంతరం బలరామకృష్ణులకు భజన కీర్తనలు ,శంకాభిషేకం,.పుష్పాభిషేకం నిర్వహించారు .మధ్యాహ్నం 12 గంటల నుంచి పంచహారతి నిర్వహించారు . భక్తులు కు తీర్థప్రసాదాలు అందజేశారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు మహా ప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద వితరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఇస్కాన్ భక్తులు అక్కడికి వచ్చిన వారికి ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి కొండపేట గ్రామంలో బలరామకృష్ణులతో నగర సంకీర్తన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇస్కాన్ భక్తులు. ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు జమ్మలమడుగు కడప మైదుకూరు కమలాపురం చెన్నూరు వివిధ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు ప్రజలుతరలి వచ్చారు. బలరాం పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

## శ్రీ వాసవీ గోల్డ్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణంలోని గవిని సర్కిల్ ఆదర్శ నగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ వాసవీ గోల్డ్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, కాంప్లెక్స్ లోని లిఫ్ట్ ను బుశెట్టి రామ్మోహన్ రావు, నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారు అంగళ్ల వీధిలా ఇరుకుగా కాకుండా విశాలంగా, వినియోగదారులకు, వ్యాపారులకు అనువుగా వున్న ఈ ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి గోల్డ్ మార్కెట్ అసోషియేషన్ సభ్యులు బుసెట్టి రాజశేఖర్, బసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సురేష్, శివ శంకర్ రెడ్డి, ఏం సుధాకర్ రెడ్డి, డిష్ సాంబ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ బ్యాంక్ అభివృద్ధికి అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి కృషి చేయాలి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ అభివృద్ధికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకట సుబ్బారెడ్డి కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటసుబ్బారెడ్డి నిబద్ధత గల వ్యక్తి అని, అటువంటి హయాంలో టౌన్ బ్యాంకు అభివృద్ధి జరుగుతుందనే ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని వివరించారు.




ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేయాలని సూచించారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేస్తానన్నారు. టౌన్ బ్యాంక్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, బద్వేలి శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిని రక్షించేది పోలీసులే అందుకే వారితోనే ఈ రక్షాబంధన్ పర్వదినం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

ప్రజలందరిని రక్షించేది పోలీసులే అందుకే వారితోనే ఈ రక్షాబంధన్ పర్వదినం నిర్వహించుకున్నామని ఎస్వీడిసి ఎన్సీసీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ తెలిపారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని




ప్రొద్దుటూరు పోలీస్ వారందరికీ రాఖీలు కట్టారు. ముందుగా ప్రొద్దుటూరు డిఎస్పీ భక్తవత్సలంకి రాఖీ కట్టి అలాగే డిఎస్పీ ఆఫీస్ లో ఉన్న పోలీస్ వారందరికీ, వన్ టౌన్, టూ టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందుగల పోలీసు వారందరికీ రాఖీలు కట్టి వారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ మాట్లాడుతూ మనకు రక్షణ కల్పించే పోలీసులు జీవితాంతం మనకు రక్ష ఉంటూ వారు కూడా సురక్షితంగా ఉండాలని పోలీసు వారందరికీ రాఖీలు కట్టడం జరిగిందని, ఇలా ప్రతిఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీద్ మరియు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వసోదర సౌభ్రాతుత్వంకి, విలువలకు ప్రతిక రక్షాబంధన్ పండుగ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): విశ్వసోదర సౌభ్రాతృత్వనికి విలువలకు ప్రతిక రక్షాబంధన్ పండుగ అని ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బి కె శాంత తెలిపారు.



సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన భారతీయ సాంప్రదాయాన్ని గుర్తుచేస్తూ, ధరాన్ని రక్షిస్తూ విలువలను పెంపొందించేందుకు గుర్తుగా, విశ్వమానవ కళ్యాణం కోసం స్త్రీపురుషులు ఇరువురికి వర్తమాన కలియుగంలో భగవంతుని రక్షణ అమసరమని చెప్పే రక్షాబంధనం యజ్ఞోపవితం కావడం వల్ల దీన్ని జంద్యాల పౌర్ణమి శ్రావణ పౌర్ణమిగా జరుపుకుంటారని, కులమతాలకు అతీతంగా దూరంగ ఉన్నవారిని దగ్గరికి, దగ్గరిగ ఉన్నవారిని మరింత దగ్గరికి చేరుస్తు సంబంధాలను బలపరిచే విశ్వసోదర సౌభ్రాతృత్వనికి విలువలకు ప్రతికగా ఈ రక్షాబంధన్ పండుగ జరుపుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా ఆమె బ్రహ్మకుమారీలతో కలిసి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, తహసీల్దార్ గంగయ్య, వైద్యులు మహేష్, రామసుబ్బారెడ్డి, లీలావతి లకు రాఖీలు కట్టారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం-ఏవి. రమణ

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు పట్టణంలో బస్టాండ్ కి వెళ్ళే ఆర్టీసీ ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు.

ఈరోజు పట్టణంలోని ప్రధాన రోడ్ కడప రోడ్డు నుండి మైదుకూరు బస్టాండ్ లోకి వెళ్లే రోడ్డు మెయిన్ ద్వారంవద్ద ఆర్టీసీ, ఆర్ అండ్ బి అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యంతో రెండు అడుగులు లోతు 15 అడుగుల వెడల్పుతో ఏర్పడిన గుంత వల్ల గుంత దగ్గరికి వచ్చినప్పుడు బస్సు డ్రైవర్ల బ్రేక్ వేయడం వల్ల బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే గుంత దగ్గరికి వచ్చిన తర్వాత బస్సు బ్రేక్ పడకపోతే జరిగే ప్రమాదానికి బస్సు డ్రైవర్లను బాధ్యులను చేస్తున్నారని రెండు ప్రభుత్వ సంస్థలు సమస్య పరిష్కారం చేసి వెంటనే గుంత బూర్చకపోతే ప్రజలతో కలిసి రైతు సేవా సమితి నాయకత్వం సమస్య దగ్గర ఆర్టీసీ బస్సుల ప్రయాణాన్ని నిలిపివేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవి.రమణతోపాటు రైతు సేవా సమితి పట్టణ నాయకులు రామ్మోహన్, రామాంజనేయరెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జిఎన్ఎమ్ ట్రైనింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలసిన జిల్లా హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 19:
చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలానికి చెందిన హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జి ఎన్ ఎం ట్రైనింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను సోమవారం గ్రీవెన్స్ సెల్




లో కలవడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, జిఎన్ఎం సమస్యలను తొందర్లోనే పరిష్కరిస్తామని పెండింగ్లో ఉన్న ఫైళ్లను కూడా పరిశీలిస్తామని త్వరలో వీటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్.శరత్ కుమార్, జిల్లా అధ్యక్షులు బి. భాను ప్రకాష్, ట్రైనీ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

## శాంతిపురం లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

శాంతిపురం ఆగస్టు 19 సూర్య వాస్తవం
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శాంతిపురంలోని ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ అనేది భూమి ఉన్నంతవరకు నిలిచి ఉంటుందని శాంతిపురం




మండల ఫోటోగ్రాఫర్లు అన్నారు. తమ ఛాయాచిత్రాన్ని నలుపు తెలుపు రంగులలో తీసుకొన్న వారికి పది కాలాల పాటు పదిలంగా ఉంచుకునే తీపి గుర్తుగా మిగిలిపోతుందని వారు అన్నారు. వివాహాలు, శుభకార్యాలు, సంఘటనలలో తాము తీసుకున్న ఛాయచిత్రాలతో మన పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవచ్చని తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాంతిపురం మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు పంచిపెట్టారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు దండికుప్పం నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిత్తూరు ప్రధానాసుపత్రి అపోలో ఆసుపత్రిలలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమస్యలపై , అపోలో యాజమాన్యం సీఈవో నరేష్ రెడ్డి

చిత్తూరు సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 19 :
ఈరోజు సోమవారం చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి అపోలో ఆసుపత్రి లలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమస్యలపై , అపోలో యాజమాన్య%శీ% సీఈవో నరేష్ రెడ్డి తో పిఎఫ్ మరియు ఈఎస్ఐ , వేతనాలు, తదితర విషయాలపై చర్చించారు. కార్మికులకు మినిమం వేజెస్ ఇవ్వాలని , ప్రతినెల జీతంతో పాటు పిఎఫ్ , ఈఎస్ఐ కట్



అయ్యేవిధంగా మకర ఏజెన్సీ బాధ్యత తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఓబులేసు , రాష్ట్ర నాయకులు నాగ సుబ్బారెడ్డి, జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటేష్ , జయచంద్ర , మణికంఠ ,రవి చంద్రారెడ్డి , రాజారాం, లతా, విక్టోరియా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతి ఘటన విచారకరం

### ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది మాజీ సిఎం జగన్ విమర్శలు

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం



కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కాగా అనకాపల్లి జిల్లా కైలాసపట్టణంలోని అనాథాశ్రమంలో.. కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గుర య్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని, శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అనకాపల్లి ఏరియా ఆసుప్రతిలో 17 మంది విద్యార్ధులకు చికిత్సం అందిస్తుండగా.. నర్సీపట్నం ఆసుపత్రిలో ఏడుగురు విద్యార్థులకు చికిత్స పొందుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన వినతుల్లో కొన్నింటి సమస్యలు వివరాలు

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 19:
పెనుమూరు మండలం తాటిమాకులపల్లికి ఆది-ఆంధ్ర వాడకు చెందిన బి వెంకటముని భార్య బి.లక్ష్మమ్మ తనకు



గుంటి పల్లి గ్రామము నందు సర్వే నెంబరు 1023 లో గల భూమి 0.74 సెంట్లను నాగరాజు, గోవిందయ్యలు ఆక్రమించుకుని ఉన్నారని నా భూమిని నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరియున్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని పెనుమూరు తహశీల్దారుని కలెక్టర్ ఆదేశించారు. వి. కోట మండలం, కొనగాటం పంచాయతీ, ఎగువ గోదారమామూర్లు గ్రామస్తులైన కె. చంద్రప్ప భార్య కె అమరమ్మ నా కుమారుడు కె. శీనప్ప పుట్టుకతోనే వికలాంగుడు మంచానికేపరిమితమైనాడని, నేను రోజు వారి కూలీ చేస్తూ జీవనము గడిపే వాళ్ళామని, నా కుమారునికి ప్రస్తుత ప్రభుత్వం వారు ఇచ్చిన సదరన్ సర్టిఫికెట్ నందు 90% గా ఉన్నది. ప్రస్తుతం నా కుమారునికి వికలాంగుల పెన్షన్ గా రూ. 6000 ఇస్తున్నారని, తమరు దయ ఉంచి నా కుమారునికి ప్రతీ నెలా రూ. 15000 ఇచ్చేలా ఆదేశించి ఈ పేద కుటుంబాన్ని ఆదు కోవాలని జిల్లా కలెక్టర్ వారిని కోరియున్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని డి ఎం %డ% హెచ్ ఓను కలెక్టర్ ఆదేశించారు. గంగాదర నెల్లూరు, పాతపాళెం హరిజనవాడ టి.కన్నన్ భార్య కె.కస్తూరి నా కుమారుడు శ్యాము (స్వర్గీయ) వ్యవసాయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయము నందు ఉద్యోగము చేస్తూ 28-11-2011 తేదీన మరణించినాడు. నా కుమారుని మరణానంతరం నా కోడలు రేఖ ప్రస్తుతం కారుణ్య నియామకం పై జూనియర్ సహాయకులుగా పనిచేయుచున్నారని, ప్రస్తుతం ఆమె మమ్మల్ని పట్టించుకోవడం లేదని మాకు బ్రతుకు జీవనాధారము చాలా కష్టంగా ఉన్నదని, మేము ఆది ( ఎస్సీ ) కులముకు చెందిన వారమని, నెలకు మాకు జీవనాధారము కొరకు రూ. 5000 ఇస్తాను అని చెప్పి నమ్మించి నా కుమారుని ఉద్యోగము తీసుకొని ఇప్పుడు ఏమాత్రం చూసుకోవడం లేదని మాకు న్యాయం చేయవలసినదిగా జిల్లా కలెక్టరు వారిని కోరియున్నారు. ఈ విషయం పై వెంటనే చర్యలు తీసుకోవాలని జె డి అగ్రికల్చర్ ని కలెక్టర్ ఆదేశించారు.
గుడుపల్లి మండలం, యామగాని పల్లి పోస్టు, కమ్మగుట్ట పల్లి గ్రామమునకు చెందిన ఎం మునెప్ప కుమారుడు ఎం మునిరాజు నేను పేద దివ్యాంగుడునని నడవడానికి చాలా కష్టంగా ఉందని, ఎం పి నిధులతో మూడు చక్రాల మోటారు వాహనము మంజూరు అయిందని, షోరూం వారికి ప్రభుత్వం తరపున నగదు జమ చేయబడిందని, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎ డి కార్యాలయము వాళ్ళు నాకు మూడు చక్రాల మోటారు వాహనమును ఇవ్వలేదని, నా పై దయవుంచి మూడు చక్రాల మోటారు వాహనమును ఇప్పించవలసినదిగా జిల్లా కలెక్టర్ వారిని కోరియున్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని విభిన్న



ప్రతిభావంతులు శాఖ ఏడి వారిని కలెక్టర్ ఆదేశించారు.
గుడిపాల మండలం, పల్లూరు ఎ.ఎ.డబ్లూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు:
1. ఎ.ఎ.డబ్లూ అనుబంధంగా నిర్మించుకొన్న నివాస గృహములకు సిమెంటు రోడ్డు నిర్మాణం అండ్ విధ్యుత్ వసతి కల్పన. 2. మా గ్రామములోని గుట్టలో నిర్మించుకున్న నివాస గృహములకు వెళ్లు దారిలో సిమెంట్ రోడ్డు మరియు స్టెప్స్ ఏర్పాటు, 3. మా గ్రామ శ్మశానమునకు కల్వర్టుతో కూడిన రోడ్డు మరియు సదరు శ్మశానమునకు కాంపౌండ్ వాల్ నిర్మాణం, 4. కమ్యూనిటీ భవనము మరియు గ్రంథాలయ భవనము మంజూరు, 5. చౌక దుకాణము మంజూరు, 6. ఓం






శక్తి గుడి వరకు విధ్యుత్ సౌకర్యం కల్పించగలరని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బి మోహన్ బాబు మరియు ఎ భాస్కర్ జిల్లా కలెక్టర్ ని కోరియున్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జెడ్ పి సి ఇ ఓ వారిని కలెక్టర్ ఆదేశించారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమింప బడ్డ బహుళ ప్రయోజన విస్తరణ అధికారులుగా వ్యవసాయ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న మమ్మల్నీ ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఓడి బేసిస్ మీద ఉమ్మడి చిత్తూరు జిల్లాకి పంపడం జరిగిందని,మా యందు దయ ఉంచి ఓడి రద్దు చేసి తిరిగి ఉమ్మడి అనంతపురం జిల్లాకి పంపగలరని జిల్లా కలెక్టర్ ని కోరియున్నారు.

## ఫోటో ఎలక్టోరల్ రోల్- 2024లో భాగంగా సవరణకు ఈ నెల 21 నుండి బి ఎల్ ఓ ల చే ఇంటింటి సర్వే ప్రక్రియ: డి ఆర్ ఓ

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 19:
భారత ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఫోటో ఎలక్టోరల్ రోల్ లో భాగంగా నూతన ఓటరు నమోదు,పాత ఓటరు జాబితాలో సవరణకు సంబంధించి ఈ నెల 21 నుండి బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు డి ఆర్ ఓ బి. పుల్లయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మాట్లాడుతూ 2025 జనవరి 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు కావచ్చునని, నూతన ఓటరు నమోదు మరియు పాత ఓటరు జాబితాలో సవరణకు సంబందించి జిల్లా నుండి తయారు చేసిన వివరాలను అక్టోబర్ 3వ తేదీ లోపు సి ఇ ఓ కు పంపాలని, వచ్చిన నివేదికలను కన్సాలిటేషన్ చేసి సి ఇ ఓ వారు ఇ సి ఐ ఆమోదము నిమిత్తం అక్టోబర్ 8 లోపు పంపవలసి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ మొత్తం అక్టోబర్ 19 నాటికి పూర్తిచేసి అక్టోబర్ 29న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి 6 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. ఇది వరకూ ఉన్న ఓటరు జాబితాకి సంబందించి సవరణలో భాగంగా ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో సరిగ్గా లేకపోవడం, ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు వివిధ పోలింగ్ స్టేషన్లలో గుర్తింపు కార్డులు రావడం ఇలా రాజకీయ పార్టీల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అవకాశం కలదన్నారు. క్లైమ్ ములు మరియు అభ్యంతరాలకు సంబందించి స్పెషల్ క్యాంపెయిన్ దినాలుగా నవంబరు 9, 10, 23 మరియు 24వ తేదీలలో (రెండవ



శనివారం మరియు ఆదివారాలలో) నిర్వహించడం జరుగుతుందని బి ఎల్ ఓ లు వారి పోలింగ్ స్టేషన్లలో ఓటరు జాబితాతో అందుబాటులో ఉ ంటారని తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పి డి ఎన్. రాజశేఖర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు బిజెపి-అట్లూరి శ్రీనివాస్, సి పి ఐ ఎం %-% గంగరాజు, ఐ ఎన్ సి %-% పరదేశి, టి డి పి %-% సురేంద్ర కుమార్, వై ఎస్ ఆర్ సి పి %-% ఉదయ్ కుమార్, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

## 23న గ్రామసభల నిర్వహణ

### ఉపాధిహామీ పథకం పనులపై కార్యాచరణ అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశాలు

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం):
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23వ తేదీన గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ సచివాలయం నుంచి సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన



పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. ప్రతి రూపాయి బాధ్యతతో వ్యయం చేయాలని.. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమల్లో బాధ్యత తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పీఆర్, ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డీపీఓలు, డ్వామా పీడీలు, మండలాల నుంచి ఎంపీడీఓలు, ఈవో పీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు హాజరయ్యారు.

## రాష్ట్రంలో నూతన టెక్స్‌టైల్, అపెరల్, గార్మెంట్స్ పాలసీ

### చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత వెల్లడి

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం):
ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఏపీ టెక్స్‌టైల్, అపెరల్, గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు.





ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వల్ల పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతోందని ఆమె చెప్పారు. రాష్ట్ర, రాష్ట్రేతర పెట్టుబడిదారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జౌళి పరిశ్రమల ప్రతనిధులు పాల్గొనగా.. కంపెనీల ఇబ్బందులు, సమస్యల గురించి సవిత అడిగి తెలుసుకున్నారు. నూతన పాలసీలో ఎలాంటి అంశాలను పొందుపరచాలో చెప్పాలంటూ వారి నుంచి పలు సలహాలు తీసుకున్నారు. టెక్స్‌టైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత చెప్పారు. పరిశ్రమల ఏర్పాటును పోత్సహించేలా మౌళిక వసతుల కల్పనతోపాటు రాయితీలూ విరివిరిగా అందజేస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఈ రంగంలో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తి పెంచేందుకు ఏపీ కొత్త టెక్స్‌టైల్, అపెరల్, గార్మెంట్స్ పాలసీని తీసుకురానున్నట్లు వెల్లడించారు. 2018-23 కోసం ఈ పాలసీని గత చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందని, అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ ప్రభుత్వం దాన్ని పక్కన పడేసిందని మంత్రి పేర్కొన్నారు. ల్గ÷సీపీ ప్రభుత్వ తీరుతో నూతన పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు మంత్రి సవిత వివరించారు. ఈ సందర్భంగా నూతన పాలసీ గురించి నూతన పెట్టుబడిదారులు, పలు కంపెనీల ప్రతినిధులకు ఆమె వివరించారు. అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టెక్స్ టైల్ పరిశ్రమల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. నూతన పాలసీతో ఏపీ టెక్స్‌టైల్ రంగం మరింత ముందుకు సాగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పీలో 9 టెక్స్ టైల్, అపెరల్ పార్కులు ఉన్నట్లు మంత్రి సవిత చెప్పారు. వాటిలో ఆరు ప్రభుత్వ రంగంలో, మిగిలిన మూడు ప్రైవేటు రంగంలో ఉన్నాయని తెలిపారు. 146 మెగా టెక్స్‌టైల్ ఇండస్ట్రీలు, 18,500 యూనిట్లు ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఏపీలో 15టెక్నికల్ టెక్స్‌టైల్ కంపెనీల్లో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మూడు ఇండస్ట్రీస్ కారిడార్లు ఉన్నాయన్నారు. దేశంలో సిల్క్ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో, కాటన్ ఉత్పత్తిలో ఆరో స్థానంలో, జనపనార ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉన్నట్లు మంత్రి సవిత తెలిపారు.

## ఎక్కడికెళ్లినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు

### మంత్రి అచ్చెన్నాయడు వెల్లడి

అమరావతి,ఆగస్ట్19(సూర్యవాస్తవం): గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయడు ధ్వజమెత్తారు. భూరికార్డులను తారుమారు చేశారని మండిపడ్డారు. ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని, త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులను పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని స్పష్టం చేశారు.

# అక్టోబర్ 4 నుంచి తిరుమల బ్రహ్మోత్సవాలు

### 4న సాయంత్రం 5.45 గంటలకు ధ్వజారోహణం

### తొమ్మిది రోజుల పాటు నేత్రపర్వంగా ఉత్సవాలు

తిరుమల,ఆగస్ట్19(సూర్యవాస్తవం): లియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగనున్నాయి.



తిరుమల తిరుపతి దేవస్థానం ఏడాది పొడువునా 450 ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్ఠత ఉన్నది. అక్టోబర్ 3న ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో స్వామివారు ఉదయం, రాత్రి వేళల్లో ఒక్కో వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 4న సాయంత్రం 5.45 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం జరుగుతంది. బ్రహ్మోత్సవాలకు ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతారు. ఈ సందర్భంగా రుత్వికులు వేదమంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూచుడతారు. ఇక రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు పెద్దశేష వాహన సేవపై తిరుమాడ వీధుల్లో విహరిస్తారు. రెండోరోజైన 5న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, రాత్రి 7 గంటల నుంచి 9 వరకు హంస జరుగుతుంది. 6న ఉదయం సింహ వాహనసేవ, రాత్రి ముత్యపు పందిరి, నాలుగో రోజున ఉదయం కల్పవృక్షం వాహనం, రాత్రి సర్వభూపాల వాహన సేవపై శ్రీవారి భక్తులను అనుగ్రహిస్తారు. ఐదోరోజున ఉదయం మెహినీ అవతారం, సాయంత్రం 6.30 గంటల నుంచి 11.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహనంపై భక్తకోటిని కటాక్షిస్తారు. ఉత్సవాల్లో ఆరో రోజున ఉదయం హనుమంత వాహనసేవ, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు స్వర్ణ రథం, రాత్రి 7 నుంచి 9 వరకు గజ వాహన సేవ జరుగుతుంది. ఏడో రోజున ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చందప్రభ వాహన సేవలను నిర్వహిస్తారు. ఎనిమిదో రోజున ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ జరుగుతుంది. చివరి రోజైన తొమ్మిదో రోజున ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండు, మూడు, నాలుగో రోజుల్లో మధ్యాహ్నం సమయంలో రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు స్నపనం తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇక బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు.

## కన్నప్ప నుంచి మరి కొన్ని పాత్రల విడుదల




మంచు విష్ణు 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్. బాలీవుడ్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు సంబంధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీం ఆ తర్వాత సీనియర్ నటి మధుబాల 'పన్నగ' అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబోతుందని.. తెలుగు సీనియర్ నటుడు దేవరాజ్ 'ముండడు' అనే ఎరుకల దొరపాత్రలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం. ఈ సినిమాలో సీనియర్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. పుళిందులు అత్యంత పురాతనమైన జాతి, సదాశివ కొండల్లో నివసిస్తుంటారు. వంశ పారంపర్యంగా ? పవిత్రమైన వాయు లింగాన్ని సంరక్షిస్తున్న ఈ పుళింద జాతిని భద్ర గణం అంటారు. భద్ర గణాన్ని నడిపించే నాయకుడే కంపడు అంటూ ముఖేష్ రిషి పోస్టర్‌ను విడుదల చేసింది. ఇతనితో పాటు టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ గవ్వరాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది. మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బ్జడెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

## బ్రహ్మా ఆనందం గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. రాఖీ పండుగ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తే.. హీరో దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్నట్లు తెలుస్తుంది. మరి ఆ దరిద్రం నుంచి హీరో బయటపడ్డడా లేదా అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ గ్లింప్స్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్ 06న విడుదల చేయనున్నారు మేకర్స్. ఇక ఈ గ్లింప్స్ చివరిలో బ్రహ్మానందం పంచెకట్టులో మాస్ ఎంట్రీ ఇచ్చాడు.




## పాత్రకున్న ప్రాధాన్యతను బట్టే నటిస్తా

### కొన్ని సినిమాల రిజెక్షన్‌పై కంగనా రనౌత్

అక్షయ్ కుమార్, రణ్‌బీర్ కపూర్ సినిమాలను తాను రిజెక్ట్ చేయడానికి గల కారణాన్ని చెప్పుకొచ్చారు బాలీవుడ్ నటి కంగనా రనౌత్. స్టార్ హీరో సినిమాలైనా తన పాత్ర నిడివి ఎక్కువ ఉంటేనే నటిస్తానని కంగనా రనౌత్ తేల్చి చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ



'బాలీవుడ్‌లో టాప్‌లో ఉన్న హీరోల సినిమాల్లో నటించని కథానాయికలు ఎక్కువ రోజులు ఇండస్ట్రీలో కొనసాగలేరని అనుకుంటారు. కొందరు అలా క్రియేట్ చేసేశారు. కానీ, నేను చాలామంది స్టార్ హీరోల సినిమాలను రిజెక్ట్ చేశాను. బాలీవుడ్‌లో నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. అగశ్రేణి నటిగా గుర్తింపు తెచ్చుకోవాలంటే స్టార్‌డమ్ ఉన్న హీరోలతో కలిసి నటించాల్సిన అవసరం లేదని నిరూపించాను. ఆ సినిమాల్లో స్త్రీ పాత్రలు కేవలం కొన్ని సన్నివేశాలు, పాటలకే పరిమితం చేశారు. అలాంటి పాత్రలు అయితే కచ్చితంగా నేను చేయనని చెప్పేశా. బాలీవుడ్‌లో ఉన్న ఖాన్స్ అందరూ నాతో స్నేహంగా ఉంటారు. ఎప్పుడూ తప్పుగా ప్రవర్తించలేదు. అయినా పాత్రల నిడివి తక్కువ ఉందని వాళ్ల సినిమాలు తిరస్కరించా. నా తర్వాత ఈ రంగానికి రాబోయే మహిళలకు దిశానిర్దేశర చేయాలనుకుంటున్నా. ఇండస్ట్రీలో ఏ ఖాన్, కపూర్ కుటుంబాలు మనకు విజయం తెచ్చిపెట్టవు. హీరోపై హీరోయిన్ సక్సెస్ ఆధారపడి ఉంటుందనే అపోహను వదిలేయండి' అని అన్నారు. తాజాగా కంగానా నటించిన చిత్రం ఎమర్జెన్సీ పలుమార్లు వాయిదాల తర్వాత సెప్టెంబర్ 6న ఈ చిత్రం విడుదల కానుంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. ఇందులో కథానాయికగానే కాకుండా దర్శకనిర్మాతగా కూడా కంగనా వ్యవహరించారు.



## కంగువతో పోటీ పడనున్న వెట్టయాన్

ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'. తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ అగ్రనటుడు అమితాబ్ బచ్చన్, మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీని మొదట 2024 దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే తేదీని మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు తాజాగా తేదీని కూడా ఖరారు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఇదే రోజున కోలీవుడ్ నుంచి మరో పెద్ద సినిమా రాబోతుంది. తమిళ స్టార్ నటుడు సూర్య శివ కాంబోలో కంగువ అనే సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇదే రోజున ఇప్పుడు రజినీకాంత్ వేటగాడు కూడా రాబోతుంది. దీంతో దసరా రోజు బిగ్గ ÷ట్ జరుగనున్నట్లు తెలుస్తుంది.






## దేవరతో తెలుగులోకి జాన్వీ ఎంట్రీ

జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర' సినిమాతో బాలీవుడ్ ముద్దుగుమ్మ అతిలోక సుందరి శ్రీదేవి గారాల పట్టి జాన్వీ కపూర్ ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి, సౌత్ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోంది. 2018లో దడక్ అనే హిందీ చిత్రంతో సినిమాల్లోకి ఆరంగేట్రం చేసిన ఈ చిన్నది ఓ పది చిత్రాల వరకు నటించింది కానీ రావాల్సినంత గుర్తింపు దక్కించుకోలేక. ఒక్క హిట్ కొట్టలేక పోయింది. తన అందాలతో బాలీవుడ్‌లో నిత్యం వార్తల్లో నిలుస్తూ వచ్చిన ఈ సుందరి ఛాన్సులు దక్కించుకోవడంలో కాస్త వెనుకబడింది. అయితే తాజాగా ఈ అమ్మడు తెలుగు సినిమాల వైపు దృష్టి పెట్టడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చల్లోకి వచ్చింది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌తో నటిస్తున్న సినిమా కాకుండా రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేస్తూ హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా దేవర సినిమా నుంచి ఎన్టీఆర్, జాన్వీలపై చిత్రీకరించిన చుట్టమల్లే పాటను రెండు వారాల క్రితం విడుదల చేయగా సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. అంతేకాదు యూ ట్యూబ్‌లో ఈ పాట ఇప్పటికే 7 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుని సరికొత్త రికార్డులను తిరగరాస్తూ ఓ సరికొత్త చరిత్రను లిఖిస్తోంది.



## టీమిండియాకు ముక్కులు చూపిస్తాం!

### ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియోన్



ఆస్ట్రేలియా చివరిసారిగా 2014-15లో బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత వరుసగా మూడుసార్లు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియాలో జరిగిన గత రెండు సిరీస్‌లను 2-1 తేడాతో టీమిండియా కైవసం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియోన్ మాట్లాడుతూ.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని తిరిగి గెలుస్తాం. గత దశాబ్ద కాలంగా బీజీటీ సిరీస్‌లో టీమ్ ఇండియా ఆధిపత్యం చెలాయించింది. అయితే ఈసారి కప్ గెలుస్తామని తేల్చిచెప్పాడు. దీని గురించి నాథన్ లియాన్ ఈఎస్‌పీఎన్‌తో మాట్లాడుతూ.. గత 10 ఏళ్లలో బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భారత జట్టు ఆధిపత్యం చెలాయించింది. స్వదేశంలోనూ, విదేశాల్లోనూ సిరీస్‌లు గెలిచింది. గత రెండు టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించడం అతిపెద్ద విజయం. భారత్‌తో టెస్టు సిరీస్ గెలిచి 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఓ రకంగా చెప్పాలంటే ఇది మాకు అసంపూర్తిగా మారింది. ఎన్నో ఏళ్లుగా ట్రోఫీని గెలవలేక పోవడంతో మా ఆటగాళ్లు విజయం కోసం ఆకలితో ఉన్నారు. ఈసారి ట్రోఫీని తిరిగి అందుకుంటామని నాథన్ లియాన్ విశ్వాసం వ్యక్తం చేశాడు. నాథన్ లియాన్ టీమిండియాతో 27 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 1249.1 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 121 వికెట్లు పడగొట్టాడు. నాథన్ లియాన్ తన టెస్టు కెరీర్‌లో భారత్‌పై అత్యధిక వికెట్లు పడగొట్టడం విశేషం. ఇప్పుడు నాథన్ లియాన్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వరుస ఓటములను ఛేదిస్తానని నమ్మకంగా ఉన్నాడు.

## రోహిత్ వ్యూహాలు అర్థం కావు.. వరల్డ్ కప్ ఫైనలే నిదర్శనం: విక్రమ్ రాథోడ్

భారత కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో చాలా కామ్‌గా ఉన్నట్లు ఉంటాడు. కానీ, అతడు మెదడు మాత్రం చురుగ్గా ఉంటుందని టీమ్‌ఇండియా మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ వ్యాఖ్యానించాడు. అతడికంటూ సొంత వ్యూహాలు ఉంటాయని.. జట్టు విజయం కోసం వినియోగిస్తుంటాడని పేర్కొన్నాడు. కానీ, అవేవీ ఇతరులకు త్వరగా అర్థం కావని తెలిపాడు. రోహిత్ సారథ్యంలోనే భారత జట్టు టీ20 ప్రపంచ కప్‌ను నెగ్గిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాపై ఏడు పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించింది. చివరి ఓవర్‌లో 16 పరుగులు అవసరమైనప్పుడు హార్దిక్ చేతికి రోహిత్ బంతినిచ్చాడు. అప్పటికే బుమ్రాతో ఓవర్లు పూర్తి చేయించాడు.



"వ్యూహాత్మకంగా రోహిత్ సారథ్యం అద్భుతం. టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో అతడి కెప్టెన్సీని మనం చూశాం. కీలక సమయంలో బుమ్రాను బౌలింగ్‌కు తీసుకొచ్చి ఓవర్లను పూర్తి చేయించాడు. అప్పుడు ఆ నిర్ణయం తీసుకోవడంపై చాలా మంది సందేహపడ్డారు. కానీ, అదే మనల్ని విజయం వైపు నడిపించింది. చివరి ఓవర్‌లో 16 పరుగులు వరకు ఉన్నాయంటే బుమ్రా బౌలింగే కారణం. మైదానంలో రోహిత్ వ్యూహాలు అప్పటికప్పుడు తీసుకుంటాడు. డగౌట్‌లో ఉన్న మా కోచింగ్ స్టాఫ్ ఆశ్చర్యపోతుంటాం. ఇప్పుడు ఏం చేస్తాడని మేం ఆలోచిస్తూ ఉంటాం. అంతా ముగిసిన తర్వాత కానీ.. ఓకే అతడు ఇలా చేశాడని మాకు అర్థమవుతుంది. బ్యాటర్‌గా రోహిత్ అత్యంత ప్రమాదకారి. గేమ్ ప్లాన్‌పై స్పష్టత ఉన్న ఆటగాడు. జట్టును ముందుండి నడిపిస్తాడు" అని విక్రమ్ తెలిపాడు. "రోహిత్ శర్మ టాస్‌కు వెళ్లినప్పుడు ఒక్కోసారి బ్యాటింగ్ లేదా బౌలింగ్ ఎంచుకోవడంలో తడబాటుకు గురవుతాడు. ఏం తీసుకోవాలనేది మరిచిపోతుంటాడు. బస్సుల్లోనూ తన ఫోన్లు, ఐపాడ్‌లు వదిలేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ, మైదానంలో తన గేమ్ ప్లాన్ ఎలా ఉంటుందనేది మాత్రం ఎప్పటికీ మరిచిపోడు. వ్యూహాలను తయారు చేసుకోవడంపై చాలా సమయం వెచ్చిస్తాడు. బౌలర్ల, బ్యాటర్ల సమావేశాల్లోనూ భాగమవుతాడు. వారు ఎలా ఆలోచిస్తున్నారనేది తెలుసుకుంటాడు. ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడుపుతాడు" అని భారత మాజీ కోచ్ రాథోడ్ వెల్లడించాడు.




## మెగా వేలంలో ముగ్గురు ఆటగాళ్లపై కన్నేసిన సీఎస్‌కే

ప్రతి మూడు సీజన్‌ల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్లో మెగా వేలం నిర్వహించాలనే నియమం ఉంది. 2025కి ముందు మెగా వేలం ఉంటుంది. అది ఈ ఏడాది డిసెంబర్‌లో జరగవచ్చు. వేలం సమయంలో, అన్ని జట్లూ తమ జట్టును మొదటి నుంచి మార్చుకునే అవకాశం ఉంటుంది. బలమైన జట్లలో ఒకటిగా నిలిచింది. కానీ, ఇతర ఫ్రాంచైజీల వలె, ఆ జట్టు కూడా కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే ఉంచుకోవాల్సి ఉంది. ఫ్రాంచైజీ వేలంలో ఆల్ రౌండర్లపై ఓ కన్ను వేయనుంది. భారత జట్టు ప్రముఖ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యుడు. వేలానికి ముందు అశ్విన్‌ను రాజస్థాన్ జట్టు అట్టిపెట్టుకుంటుందన్న ఆశ చాలా తక్కువ. అశ్విన్ వేలంలో అమ్మకానికి వస్తే, ఈ అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్‌ను కొనుగోలు చేసే అవకాశాన్నికోల్పోదు. అశ్విన్ తన కెరీర్‌ని %జూఖ% తరపున ఆడుతూ ప్రారంభించాడు. ఇది కాకుండా, అశ్విన్ తమిళనాడు, చెన్నైకి చెందినవాడు. అతనికి చెన్నైలో ఆడిన అనుభవం చాలా ఉంది. చెపాక్ అతని హోమ్ గ్రౌండ్. ఈ విధంగా అశ్విన్‌ను వేలంలో కొనుగోలు చేయడం సీఎస్‌కేకు లాభదాయకమైన ఒప్పందం. ఆస్ట్రేలియా స్టార్ ఆల్-రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా వేలంలో రావడం ఖాయం. ఎందుకంటే, ఆర్ సిబీ అంత ఖరీదైన ఆటగాడిని రిటైన్ చేయదు. పర్స్ ని పెంచుకోవడానికి ఈ నిర్ణయం తీసుకోవచ్చు. గ్రీన్ ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో లాంగ్ సిక్స్‌లు కొట్టడంలో పేరుగాంచాడు. తన ఆరవ టైటిల్‌ను గెలుచుకోవడంలో గ్రీన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ 2023లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. అయితే, గాయం కారణంగా కొన్ని మ్యాచ్‌లు మాత్రమే ఆడగలిగాడు. ఆ తర్వాత, స్టోక్స్ ఆడేందుకు అందుబాటులో లేనందునఅతన్ని 17వ సీజన్‌కు ముందు విడుదల చేసింది. అయితే, స్టోక్స్ ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. మళ్లీ టి20 క్రికెట్‌లోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. తన పాత ఆటగాళ్లపై మరోసారి వేలంలో పందెం వేసే అవకాశాన్ని కోల్పోదు.




## నేను పెద్దగా రాణించకపోవడంతో ఎంపిక చేయలేదు

సెప్టెంబర్ 5 నుంచి దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 ఆరంభం కానుంది. ఈ టోర్నీలో బరిలోకి దిగే నాలుగు జట్లకు శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్‌లు కెప్టెన్లుగా ఎంపికయ్యారు. దాదాపుగా అందరు భారత క్రికెటర్స్ దులీప్ ట్రోఫీలో ఆడుతున్నారు. సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఆడనున్నాడు. సీనియర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, ఆర్ అశ్విన్‌లు మొదటి రౌండ్‌లో ఆడనున్నట్లు తెలుస్తోంది. దులీప్ ట్రోఫీ 2024కి యువ బ్యాటర్ రింకు సింగ్‌ను బీసీసీఐ సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. రింకును ఎందుకు తీసుకోలేదని సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. తాజాగా ఈ విషయంపై రింకు స్పందించాడు. గత సీజన్‌లో గొప్ప ప్రదర్శన



చేయకపోవడంతో.. తనకు ఈ సీజన్‌లో ఆడే అవకాశం రాలేదన్నాడు. స్పోర్ట్స్ టుడేకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రింకు మాట్లాడుతూ%ొ% 'నేను గత దేశవాళీ సీజన్‌లో బాగా ఆడలేదు. రంజీ ట్రోఫీలో కూడా ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. కేవలం 2-3 మ్యాచ్‌లు మాత్రమే ఆడా. నేను పెద్దగా రాణించకపోవడంతో ఇప్పుడు ఎంపిక చేయలేదు. అయితే తప్పకుండా దులీప్ ట్రోఫీ రెండో రౌండ్‌కు ఎంపిక చేస్తారనే నమ్మకంతో ఉన్నా' అని చెప్పాడు. 2023లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున రింకు సింగ్ అద్భుత ప్రదర్శన చేశాడు. 14 మ్యాచ్‌ల్లో 474 పరుగులు చేశాడు. ఆ ప్రదర్శనతో 2023 ఆగస్టులో ఐర్లాండ్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కొద్దికాలంలోనే టీమిండియా టీ20 మిడిల్ ఆర్డర్‌లో సెటిల్ అయ్యాడు. టీ20 ప్రపంచకప్ 2024లో స్థానం ఖాయం అనుకున్నా.. రిజర్వ్ స్థానంతో సరిపెట్టుకోవలసి వచ్చింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).